

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
19వ వసంతంలోకి ...
శనివారం 21-03-2026 పేజీలు: 22


## వర్షంలోనూ కూడా ఆధ్యాత్మిక శోభ

- అలరించిన నూకాంబికా అమ్మవారి ఉత్సవాలు
- జానపద గీతాలతో భక్తుల హృదయాలను దోచుకున్న వేళ

4లో



## ఇంధన ధరల పెరుగుదల... మౌలిక రంగాలకు షాక్



2వ పేజీలో

- పెట్రోలియం ఉత్పత్తులపై ప్రభావం
- అదనపు చార్జీలతో వినియోగంలోకి 'పవర్' పెట్రోల్
- విశాఖ స్టీల్ ప్లాంట్ పై తీవ్ర ప్రభావం
- ఆందోళన కలిగిస్తున్న ఎల్పిజి కొరత

## పోలీసు కమిషనర్ దూకుడు...!!





- సీపీ ప్రజలకు ఇచ్చిన నెంబర్ తో సమాచారం జోరు
- ప్రజలు ఇచ్చే సమాచారం తో బట్టబయలు చేసిన సీపీ
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

6వ పేజీలో

☆ గంటల వ్యవధిలో కేసుల ఛేధన ☆ సమస్యల పరిష్కారంలో సత్వర స్పందన ☆ హడావిడికి దూరం ☆ అసాంఘిక శక్తులపై దృష్టి ☆ నగరవ్యాప్తంగా పెరిగిన పోలీసు నిఘా ☆ నగర శివారు ప్రాంతాలలో కొనసాగుతున్న పోలీసు గస్తీ ☆ సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు ☆ నేరస్తులకు నిద్ర లేకుండా చేస్తున్న సిపి

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లపై హోం మంత్రి సమీక్ష



- ఈనెల 23న నక్కపల్లి లో స్టీల్ ప్లాంట్ కు భూమి పూజ
- హాజరు కానున్న ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు

4వ పేజీలో

## రాష్ట్ర ప్రజలు వైయస్ షర్మిల పాలన కోరుకుంటున్నారు




- ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్

2వ పేజీలో

# ఇంధన ధరల పెరుగుదల... మౌలిక రంగాలకు షాక్

**- పెట్రోలియం ఉత్పత్తులపై ప్రభావం - అదనపు చార్జీలతో వినియోగంలోకి 'పవర్' పెట్రోల్ - విశాఖ స్టీల్ ప్లాంట్ పై తీవ్ర ప్రభావం - ఆందోళన కలిగిస్తున్న ఎల్పిజి కొరత**

విశాఖపట్నం, మేజర్ న్యూస్: ఇరాన్-అమెరికా ఉద్రిక్తత ప్రభావం రియల్ ఎస్టేట్ రంగంపై పడుతోంది. ఇప్పటికే అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఈ రంగం ఇంధన ధరల మోతతో మరింత దయనీయ పరిస్థితికి చేరుకుంది. ప్రముఖ నగరాలలో నిర్మాణ రంగం పరుగులు తీస్తున్న సమయంలో క్రూడ్ ఆయిల్, సహజ వాయువు ధరలు పెరగడంతో నిర్మాణ వ్యయాలు ఎగబాగడంతో నిర్మాణరంగం చతికిల పడింది. అంతేకాకుండా ఇంధనం పై ఆధారపడిన పరిశ్రమలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

**- విశాఖ స్టీల్ ప్లాంట్ పై తీవ్ర ప్రభావం**

అమెరికా ఇరాన్ యుద్ధం ప్రభావం విశాఖ స్టీల్ ప్లాంట్ పై కూడా కనిపిస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ లో స్టీల్ తయారీ కోసం సుమారు 20 రకాల రా మెటీరియల్స్ సేకరించి స్టీల్ తయారు చేస్తుంటారు. ఉత్పత్తి అయిన స్టీల్ ని కంటిన్యూస్ కాస్టింగ్ మిషన్ ఎస్ఎంఎస్ విభాగంలో దిమ్మలుగా తయారుచేస్తారు దీనికి ఎల్పిజిని ఆక్సిజన్ తో కలిపి ఈ దిమ్మలు కట్ చేస్తారు. ఈ ప్రక్రియకు రోజుకు 12 టన్నుల ఎల్పిజి స్టీల్ ప్లాంట్ కు అవసరం పడుతుంది. అయితే యుద్ధం ఆరంభమైనప్పటి నుంచి స్టీల్ ప్లాంట్ ఎల్పిజి కొరతను చవిచూడాల్సి వస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్లో 325 టన్నుల కెపాసిటీ కలిగిన రెండు ట్యాంకులు ఉన్నాయి. అయితే ఈ ట్యాంకులలో ఎల్పిజి కొరత ఏర్పడుతుంది. సుమారు వారం రోజుల కిందట 17 ట్రక్కుల స్టీల్ ప్లాంట్ యాజమాన్యం రిఫైనరీలకు ఇండెంట్ పెట్టింది. అయితే రిఫైనరీలు స్టీల్ ప్లాంట్ కు కేవలం మూడు ట్రక్కులను మాత్రమే సరఫరా చేసిందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఎల్పీజీ కేవలం 5 6 రోజులకు సరిపడి మాత్రమే ఉంది. ఇలాగా, స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అభ్యర్థన మేరకు ఎల్పిజి రాకుంటే స్టీల్ ఉత్పత్తి పై ప్రభావం కనిపించే అవకాశాలు ఉన్నాయి. అలాగే విశాఖలోని వివిధ ఆయిల్ రిఫైనరీలపై ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావం పడటంతో ఎల్పిజి, పెట్రోల్ ఉత్పత్తులపై త్వరలోనే తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయా యాజమాన్యాల ప్రతినిధులు తెలియజేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఎల్పీజీ, సహజ వాయువు లభ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని విశ్లేషకుల హెచ్చరిస్తున్నారు. ఇంధనంపై ఆధారపడిన పరిశ్రమలపై ఒత్తిడి పెరుగుతోంది. పెరిగిన ఇంధన ధరలతో రవాణా, నిర్మాణం, ముడి పదార్థాల తయారీ ఖర్చులు పెరుగుతున్నాయి. ఉక్కు, సిమెంట్, అగ్రిగేట్ల ఉత్పత్తి వ్యయాలు పెరగడంతో డెవలపర్ల మార్జిన్లు తగ్గుముఖం పట్టాయి. "క్రూడ్, గ్యాస్ ధరల పెరుగుదల నిర్మాణ ఖర్చులపై నేరుగా ప్రభావం చూపుతోంది. "ముడి పదార్థాల తయారీ నుంచి రవాణా వరకు అన్ని దశల్లో ఖర్చులు పెరిగి, ప్రాజెక్ట్ బడ్జెట్లపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రారంభంలో డెవలపర్లు కొంత భారం భరించినప్పటికీ, ధరల పెరుగుదల కొనసాగితే అది వినియోగదారులపై పడే అవకాశముందని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. గ్యాస్ కొరతతో ఎల్పీజీ, సహజ వాయువును ముడి పదార్థంగా ఉపయోగించే పరిశ్రమలు, ముఖ్యంగా పెట్రోకెమికల్ రంగం దెబ్బతింటోంది. ప్లంబింగ్, ఇన్సులేషన్, ఫినిషింగ్ పనులకు అవసరమైన పీవీసీ, ఇతర పాలిమర్ల ఉత్పత్తి తగ్గుతోంది. సహజ వాయువు కొరతతో పీవీసీ ఉత్పత్తి పడిపోతోంది. గ్యాస్ ఇంధనంతో పాటు ముడి పదార్థంగా కూడా ఉపయోగపడుతుంది. సరఫరా తగ్గితే ఉత్పత్తి సామర్థ్యం తగ్గి, ఖర్చులు పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**- ఆందోళనకరంగా సిరామిక్ రంగం**

సిరామిక్, విట్రిఫైడ్ టైల్స్ తయారీలో కిల్న్ కార్యకలాపాలకు సహజ వాయువు, ఎల్పీజీ కీలకం. ఫైరింగ్ ప్రక్రియల్లో అంతరాయం రావడంతో టైల్స్ నాణ్యత, దృఢత్వం, ఫినిషింగ్‌పై ప్రభావం పడుతోంది. కొన్ని సంస్థలలో



పనులు పెద్దగా ప్రభావితం కాకపోయినా, ఉత్పత్తి దశలో సరఫరా ఇబ్బందులు ప్రాజెక్ట్ టైమ్‌లైన్లపై ప్రభావం చూపుతున్నాయని సిరామిక్ యాజమాన్యాల సంఘం నాయకులు చెప్తున్నారు. వైర్లు, కేబుల్స్, స్విచ్‌గియర్ వంటి విద్యుత్ సామగ్రిపై కూడా ధరల ఒత్తిడి పెరుగుతోంది. చిన్న సరఫరాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో ఫినిషింగ్, ఇన్‌స్టాలేషన్ పనులు ఆలస్యమవుతున్నాయి. "చిన్న సరఫరాదారులు సమస్యలు ఎదుర్కొంటే, దాని ప్రభావం మొత్తం నిర్మాణ రంగం పై పడుతుందని వివిధ సంస్థల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. ఇంధన ధరల అస్థిరత కొనసాగితే నిర్మాణ వ్యయాలు పెరగడం, ప్రాజెక్టులు ఆలస్యమవడం, చివరకు ఆస్తి ధరలు పెరగడం తప్పదని విశ్లేషకుల హెచ్చరిక. ఇంధన సరఫరా స్థిరపడకపోతే ఈ రంగం కొంతకాలం ఒత్తిడిలోనే కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఫిషింగ్ రంగంపై కూడా యుద్ధ ప్రభావం కనిపిస్తోంది. వేటకు వెళ్లే బోట్లకు డీజిల్ అవసరం పెద్ద ఎత్తున ఉంటుంది. ఇప్పుడు ఈ రంగానికి అవసరమైన ఆయిల్ సరఫరా చేసే పరిస్థితులు కనిపించడం లేదు. మరొక వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే ఫిషింగ్ రంగం తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

# అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి

**- కొండలు, గెడ్డలు మాయం... యథేచ్ఛగా సాగుతున్న దందా**

**- అధికారుల మౌనం, రాజకీయ అండపై తీవ్ర విమర్శలు**

**అచ్యుతాపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలోని కొండకర్ల పరిసరాల్లో అక్రమ లేఅవుట్ల దందా రోజు రోజుకు విస్తరిస్తూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండికొడుతూ, నిబంధనలను తుంగలో తొక్కుతూ కొండలు, గుట్టలు, గెడ్డలను నేలమట్టం చేసి ప్లాట్లుగా మార్చే వ్యవహారం బహిరంగంగానే కొనసాగుతోంది. రియల్ ఎస్టేట్ ముసుగులో కొందరు వ్యక్తులు "ఏదైనా సొంతం చేసుకోవాల్సిందే" అన్న ధోరణితో భూములపై దండయాత్ర సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగలు-రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాలతో కొండలను తవ్వి, భూమిని సమతలంగా మార్చి లేఅవుట్లు వేస్తున్నారు. చెట్లు, గెడ్డలు, సహజ వనరులు అన్న తేడా లేకుండా నాశనం చేస్తున్న తీరు పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా తమకు ఎవరూ అడ్డుకాదన్న ధీమాతో ఈ దందా నడుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లు విక్రయిస్తూ లక్షల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా కొండకర్ల గ్రామ పరిధిలో సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా లేఅవుట్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.



కొండగర్తలను పూడ్చివేసి రోడ్లు వేసే పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలైన రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారం రాజకీయ అండదండలతోనే కొనసాగుతోందా? అధికారులను ఎవరైనా ప్రభావితం చేస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రజా సంపదను దోచుకుంటూ, చట్టాలను ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ అక్రమాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల మౌనం ఎందుకు? అక్రమాలకు అడ్డుకట్ట ఎప్పుడు? అనే ప్రశ్నలు పెరుగుతున్నా... సమాధానాలు మాత్రం ఇంకా కనిపించడంలేదు.

# రాష్ట్ర ప్రజలు వైయస్ షర్మిల పాలన కోరుకుంటున్నారు

**- ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్**

**విశాఖపట్నం, మార్చ్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజలు మంచి పాలన కోసం చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఏపీ సీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ తెలిపారు. శుక్రవారం వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. పిసిసి అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర చేపట్టడంతో అందులో విశాఖ నుండి కమలాకర్ పాల్గొనడంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ఏపీ సీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఈనెల 18వ తారీకు వరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలు జిల్లాకు రెండు గ్రామాల్లో పర్యటించారని ఆయన తెలిపారు. ఉపాధి పనిపై ఆమె ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలను చూసి ఆమె చలించిపోయారని తెలిపారు. ఒక గ్రామంలో మంచినీరే లేదని తెలుసుకొని తక్షణమే కలెక్టర్ కు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. మరో గ్రామంలో కాలువలు లేవని కొన్ని గ్రామాల్లో పెన్షన్లు కూడా అందరం లేదని ఉపాధి హామీ పథకానికి వెళ్లిన డబ్బులు ఇవ్వడం లేదని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి హామీ పథకం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వీటి రూపకల్పన దాల్చుకుందని అప్పట్లో గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక వరంలా మారిందని తెలిపారు. ఒక గ్రామంలో రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఉచిత విద్య , ఫీజు రియంబర్స్మెంట్తో ఎంబీఏ చదువుకున్నారని ఆ యువకుడు ప్రభుత్వ ఉద్యోగం లేకపోయినా తన కాలపై తాను నిలబడగలుగుతున్నానని షర్మిలాకు తెలిపినట్లు చెప్పారు. తాను షర్మిల రెడ్డి తో కలిసి సుమారు 9000 కిలోమీటర్లు యాత్ర నిర్వహించానని తాను ఎంతో నేర్చుకున్నట్లు కూడా తెలిపారు. ఆమె ఏదైనా గ్రామానికి వెళ్లాలంటే అక్కడ ప్రజలు ఎండలో ఉండిపోకుండా ఏ సమయమైతే చెప్తే ఆ సమయానికే వెళ్లేవరని ఆమె కమిట్మెంట్ చూసి తనకు ఎంతో నమ్మకం కలిగిందని అన్నారు. ఈ యాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త సూర్యనారాయణ, సీనియర్ నాయకులు ఉమ్మడి భాస్కరరావు, కస్తూరి వెంకట్రావు, స్పోర్ట్స్ సెల్ రంగనాయకులు పాత్రుడు, గణేష్, రాజేష్ తోపాటు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ సౌత్ జోన్ లో ఈనెల 26న బహిరంగ వేలం

**- జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు**

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్ (సూర్యబాగ్) పరిధిలో ఉన్న మార్కెట్లకు సంబంధించి ఈ నెల 26న బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని సౌత్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు 2026 - 2027 సంవత్సరమునకు గాను ఏప్రిల్ 1నుండి వచ్చే ఏడాది మార్చి 31 వరకూ మార్కెట్లకు సంబంధించి గుత్తలకు ఇచ్చుటకు ఈ నెల 26న ఉదయం 11 గంటల నుండి సౌత్ జోన్ (సూర్య బాగ్) కార్యాలయము నందు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు , ఆసక్తిగల పాటదారులు సౌత్ జోన్ కార్యాలయం లో పైన ఈ నెల 26న బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చునని తెలియజేయడమైనది. పూర్తి వివరాల కొరకు సౌత్ జోన్ కార్యాలయం పర్యవేక్షకులను కార్యాలయం పని వేళలో సంప్రదించగలరని తెలియజేయడమైనది

# ఉద్యోగ భవన్, గురజాడలో రక్షిత తాగునీర



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ కార్యాలయం, చిల్డ్రన్ ఏరినా, గురజాడ కళాక్షేత్రం కి వచ్చే సందర్శకుల కోసం రక్షిత తాగునీరు అందించేందుకు ఆర్ ఓ ప్లాంట్ లు అందుబాటులోకి తీసుకువచ్చామని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. వీఎంఆర్డీఏ కార్యాలయం, గురజాడ కళాక్షేత్రం ఆవరణలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ లను మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు శుద్ధపరచబడిన నీటిని దివిస్ సంస్థ వారి తమ సామాజిక సేవా కార్యక్రమాల్లో (సీఎస్సార్ ) భాగంగా ఆర్వో ప్లాంట్ లు ఒక్కొకటి సుమారు రూ 8.00 లక్షల ఖర్చుతో అందుబాటులోకి తీసుకువచ్చినందుకు దివిస్ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటకులకు మరింత మేలు జరిగేలా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖని పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందన్నారు. ఉద్యోగ భవన్ లో వివిధ శాఖల కార్యాలయాలు ఉన్న నేపథ్యంలో అనేక మంది ప్రజలు తమ తమ పనులపై నిత్యం ఇక్కడకి వస్తుంటారని వారందరికీ ప్రయోజనం కలిగేలా కార్యాలయ ఆవరణలో చల్లటి రక్షిత మంచి నీరు అందించాలని భావించామని, వీటిని ఉగాది పండుగ రోజున ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వహక ఇంజనీర్ జేసీపీ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 23న పలు జోన్లలో తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ టి. ఎస్. ఆర్ నుంచి హై లెవెల్ రిజర్వాయర్ కు వచ్చే ప్రధాన పంపింగ్ యొక్క పాత మోటార్స్ తీసి వాటి స్థానంలో కొత్త మోటార్స్ మార్పు చేయడం జరుగుతుందని, అందుకు మార్చి 23న దిగువ తెలపబడిన పలు జోన్ల పరిధిలో కొన్నివార్డులలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ ఈస్ట్ జోన్ లో 20వ వార్డులోని ఈస్ట్ పాయింట్ కాలనీ, పెదవాల్తేర్, 21వ వార్డులోని తమిళ వీధి, విద్యానగర్ కాలనీ, రెల్లి వీధి, ఎ.యూ. అవుట్ గేట్ డౌన్, ఓల్డ్ సిబిఐ డౌన్, మైత్రీ నగర్, వినయఘర్ అపార్ట్మెంట్స్, కిర్లంపూడి లేఅవుట్, స్విమ్మింగ్ పూల్ ఏరియా, పాండురంగాపురం బీచ్ రోడ్ సబ్మెరైన్, ఒస్యన్ వ్యూ లేఔట్ ఏరియా, చినవాల్తేర్, ఏరియా, 22 వ వార్డు లో బాలాజీ నగర్, టైమ్స్ అఫ్ ఇండియా, సిధార్థనగర్,28వ వార్డులో ఫాకర్స్ లేఔట్, కైలాస మెట్ల, రామ్ నగర్ మొదలైన ప్రాంతాలు. జీవీఎంసీ నార్త్ జోన్ లో 24వ వార్డులో ఓల్డ్ రేసపువానిపాలెం, వినాయకనగర్, తులసిపేట, స్వర్ణభారతి స్టేడియం ప్రాంతాలు. అలాగే జీవీఎంసీ సౌత్ జోన్ 27వ వార్డులో అశోక్ నగర్, రామటాకీస్ రోడ్, శ్రీనగర్, బుద్దిల్ రోడ్, రెడ్డి హాస్పిటల్ రోడ్డు , శ్రీనగర్ సాయిబాబా టెంపుల్ రోడ్, ద్వారకా నగర్ రోడ్ నెం: 1 నుండి 6 లైన్ వరకు, అమర్ నగర్ చర్చ్ రోడ్, సి.బి.యం కాంపౌండ్, రామటాకీస్ లేడీస్ బుకింగ్ రోడ్ ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం కలుగుతుందని తెలిపారు.కావున పై తెలిపిన ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా కు కలుగు అంతరాయానికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరడమైనది.

## PUBLIC NOTICE

This is to inform the General Public that the **Original Title Deed viz., Registered Sale Deed No.1660/ 2002, dated 04.04.2022 and Registered Sale Deed No.1259/ 1994 dated 11.07.1994** deposited with **STATE BANK OF INDIA, HLC-1, VISAKHAPATNAM**, in respect of the property described under "Schedule" of this notice and belongs to **Sri Ratnala Vijaya Kumar Chowdhary, S/o Satyanarayana** lost/misplaced in the Bank's records. If any person(s) has notice/possession of the above said Original Title Deeds, is requested to return the same to the Bank within 7 days from the date of this publication, otherwise the Bank will take steps to issue Certified copy of the title deed in lieu of the Original to the Property Owners:

**SCHEDULE OF THE PROPERTY**

All that residential house bearing Plot No.LIG-229, R.S.No.38/P, Phase-III, Pedagantyada Village, Gajuwaka Municipal Limits, Visakhapatnam to the extent of 177 Square Yards belongs to **Sri Ratnala Vijaya Kumar Chowdhary, S/o Satyanarayana** in the Registration Sub District of Gajuwaka and the registration district of Visakhapatnam **bounded as follows: East:** Plot No.228 of PG Layout, **South:** 40 Feet Road, **West:** Plot No.LIG 230 of PG Layout and **North:** Plot No.LIG 220 of PG Layout.

ASSISTANT GENERAL MANAGER,
SBI
STATE BANK OF INDIA, HOME LOAN CENTRE -2 VISAKHAPATNAM (18241)




# ఆనందపురం ట్రాఫిక్ సమస్యకు త్వరలోనే పరిష్కారం



**ఆనందపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** రెండేళ్లలో పూర్తయ్యేలా చర్యలు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నిత్యం రద్దీతో ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో ఆనందపురం జంక్షన్ లో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ తో కలిసి ఆనందపురం జంక్షన్, పూల మార్కెట్ లను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 3 నెలల్లో అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఆనందపురం జంక్షన్ కీలకం కానుందని, ఆక్కడ ట్రాఫిక్ సమస్యలు ఎదురు కాకుండా ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. సిటీ నుంచి, అనకాపల్లి నుంచి వచ్చే వాహన ట్రాఫిక్ సాఫీగా ఎయిర్ పోర్టు వెళ్లడానికి సంబంధించిన పనులు వారం – పది రోజుల్లో ప్రారంభించి, 2 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. శాశ్వత పరిష్కారంగా ఆనందపురం జంక్షన్ లో రోడ్డును వెడల్పు చేస్తామని.. ఏడాదిన్నర – రెండేళ్లలో సిద్ధమయ్యేలా ప్రతిపాదించిన ఫ్లయ్ ఓవర్ కు పరిపాలనా ఆమోదం కూడా లభించిందని చెప్పారు. పరిసరాల్లో స్థలాలను కలిపి పూల మార్కెట్, కూరగాయల మార్కెట్, విశాలమైన పార్కింగ్ సహా కోల్డ్ స్టోరేజీ నిర్మిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, వి.ఎం.ఆర్.డి.ఎ. చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ రాజు, మార్కెటింగ్ డీడీ శ్రీనివాస్, ఏసీపీ అప్పలరాజు, ఇంజనీర్లు జగదీష్, గంగరాజు, ఎమ్మార్వో శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, జనసేన నాయకులు శాకరి శ్రీనుబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామస్వామి నాయుడు వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, మహంతి శివాజీ కోరుకొండ మూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2)**

ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007.

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. బి. శ్రీనివాసరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80966 61316, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 93984 85746.

### ఇ-వేలం అమ్మకము ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం **(SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీత : 1) శ్రీ డింగరి సురేష్ కుమార్, తండ్రి : శ్రీ బోపోసింగ్ డింగరి,** ఫ్లాట్ నెం. 503, శ్రీ నివాస్, డి.నెం. 31-7-2 దగ్గర, శాతవాహననగర్ దగ్గర, రోడ్ నెం. 5, కూర్మన్నపాలెం, విశాఖపట్నం- 530046. **మరొక చిరునామా: శ్రీ డింగరి సురేష్ కుమార్, తండ్రి: శ్రీ బోపోసింగ్ డింగరి,** 31-11-4/2, కూర్మన్నపాలెం, శాతవాహననగర్, గాజువాక మండలం, దువ్వాడ, విశాఖపట్నం-530046. **2) శ్రీమతి డింగరి మమతాదేవి, భర్త: శ్రీ డింగరి సురేష్ కుమార్,** ఫ్లాట్ నెం. 503, శ్రీ నివాస్, డి.నెం. 31-7-2 దగ్గర, శాతవాహన నగర్, రోడ్ నెం.5, కూర్మన్నపాలెం, విశాఖపట్నం- 530046. **మరొక చిరునామా: శ్రీమతి డింగరి మమతాదేవి, భర్త: శ్రీ డింగరి సురేష్ కుమార్,** 31-11-4/2, శాతవాహనగర్, దువ్వాడ స్టేషన్ రోడ్, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, పల్లపూడి, విశాఖపట్నం-530046.

**డిమాండ్ నోటీసు తేది: 15.10.2025** **డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.68,18,258/-**

**ప్రస్తుత బకాయి మొత్తం : తేది.17.03.2026 నాటికి రూ.70,68,852/- + తేది.18.03.2026** నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

**షెడ్యూలు ఆస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, గాజువాక యొక్క సబ్-జిల్లా, విశాఖపట్నం యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, కూర్మన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెం.124/16 నందు మొత్తం విస్తీర్ణం 1076 చ॥గ॥లులోని విస్తీర్ణం 823.33 చ॥గ॥లుకు సమానమైన 688.413 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 57.173 చ॥గ॥లు లేదా 47.80 చ॥మీ॥లు స్థలంతో శ్రీ నివాస్ యొక్క నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1750 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.503. **మొత్తం స్థలం హద్దులు : తూర్పు :** M/s. శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ వారికి చెందిన స్థలం మరియు జి.కె. ఆనంద్ గారి మిగిలిన స్థలం, **దక్షిణం :** ఇతరుల ఖాళీ స్థలం, **పడమర :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **శ్రీ నివాస్ యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.503 హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** మెట్లు మరియు ఓపెన్ డక్ట్.

**రిజర్వు ధర : రూ. 74,70,000/- ధరావత్తు : రూ.7,47,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-**

**ఇ-వేలం తేది : 22-04-2026, సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు**

**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 19-03-2026 నుండి తేది 21-04-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :**

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్** ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు **+91 - 8291220220,** మెయిల్ ఐడి: **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

**గమనిక-1:** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు **పిఎస్‌బి అలయన్స్** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

**గమనిక-2:** ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ. 50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజనల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

**తేది: 17.03.2026, ప్రదేశం: విశాఖపట్నం** **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# అనకాపల్లి జిల్లా

## దేవుళ్లతో రాజకీయం చేస్తే భస్మం కాక తప్పదు..

– సృష్టి క్షేత్రం నర్సీపట్నం ప్రజల కోసం, రాజకీయాల కోసం కాదు : గణేష్‌కు చింతకాయల విజయ్ హెచ్చరిక



**నర్సీపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం అభివృద్ధిలో భాగంగా తలపెట్టిన సృష్టి క్షేత్రం నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తే భస్మం కాక తప్పదని, ఇది రాజకీయాల కోసం కాదని నర్సీపట్నం ప్రజల కోసం చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలతో నిర్మిస్తున్న ఈ సృష్టి క్షేత్రం నర్సీపట్నం ప్రాంతానికి తలమానికంగా మారనుందని, దీని చుట్టూ వాటర్ స్టోరేజ్, వాకింగ్ ట్రాక్, పార్క్ వంటి సదుపాయాలతో అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన వివరించారు. అయితే, కొందరు రాజకీయ దురుద్దేశంతో, అక్రమ ఆక్రమణదారులను అడ్డుపెట్టుకుని కోర్టుల ద్వారా ఈ దివ్యమైన ప్రాజెక్టును ఆపాలని కుట్రలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ఈ క్షేత్రం నిర్మాణం ఆపితే తాను రాజకీయాల నుంచి తప్పుకోవడానికైనా సిద్ధమేనని ఆయన సవాల్ విసిరారు. గత ఐదేళ్లు అధికారంలో ఉండి నియోజకవర్గాన్ని గాలికొదిలేసిన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్.. దేవుడి ద్రవ్యంపైనా, అభివృద్ధి పనులపైనా బురదజల్లడం మానుకోవాలని చింతకాయల విజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక దేవతలైన నూకాలమ్మ, మరిడమ్మ అమ్మవార్ల పట్ల నర్సీపట్నం ప్రజలకు అపారమైన భక్తి ఉందని పేర్కొన్నారు. 2018లో ఆలయ నిర్మాణం కోసం దాతలు ఇచ్చిన పది లక్షల రూపాయలను దండీలు వసూలు చేశారంటూ ప్రతిపక్ష నేతలు అవమానకరంగా మాట్లాడారని, ఆ నిధులను అత్యంత పారదర్శకంగా దేవాదాయ శాఖకు జమ చేశామని గుర్తు చేశారు. అలాగే, గతంలో మరిడమ్మ అమ్మవారికి సంబంధించి దొంగ బంగారం బాగోతం బయటపడిందని, అమ్మవారి నగలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పరీక్షిస్తే అందులో సుమారు 362 గ్రాముల బరువున్న ఒక హారం అసలైన బంగారం కాదని, అది నకిలీ (వన్ గ్రామ్ గోల్డ్) అని తేలిందని స్పష్టం చేశారు. దేవుడి విషయంలో ఇలాంటి మోసాలకు పాల్పడితే దేవుడు, ప్రజలు క్షమించరని ఆయన హితవు పలికారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాయకత్వంలో నర్సీపట్నం మున్సిపాలిటీకి 33 కోట్లు, నియోజకవర్గానికి 425 కోట్ల రూపాయలతో అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని విజయ్ వివరించారు. తాండవ, రవణాపల్లి రిజర్వాయర్ల ద్వారా రైతాంగానికి సాగునీరు అందించేందుకు కాలువల ఆధునికీకరణ పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. రాబోయే మరిడమ్మ జాతరలు అత్యంత వైభవంగా జరగనున్నాయని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి, అలాగే సృష్టి క్షేత్ర నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ కూడా ఆధ్యాత్మిక శోభ

– అలరించిన నూకాంబికా అమ్మవారి ఉత్సవాలు

– జానపద గీతాలతో భక్తుల హృదయాలను దోచుకున్న వేళ



**అనకాపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** శ్రీ నూకాంబికా అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలు నాలుగో రోజు వేడుకలు అనకాపల్లి పట్టణాన్ని భక్తి మయంగా మార్చాయి. ఆలయ ప్రాంగణం నుంచి పట్టణ వీధుల దాకా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ మైదానంలో శుక్రవారం సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి 7 గంటలు వరకు సాగిన శ్రీవారి కీర్తనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమం మధ్యలో వర్షం కారణంగా మిగిలిన కార్యక్రమాలు ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకంబిక అమ్మవారి దేవస్థానంలో నిర్వహించారు. అందులో భాగంగా ఇంద్రజ డ్యాన్స్ అకాడమీ ప్రదర్శించిన జానపద నృత్యాలు ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో మార్మోగాయి. దీంతో ఆలయం మొత్తం భక్తులతో సంస్కృతి కార్యక్రమాలతో కలకలలాడింది.

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లపై హోం మంత్రి సమీక్ష





**నక్కపల్లి, మర్చి 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మండలంలో ఈ నెల 23న నిర్వహించనున్న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం స్వయంగా పరిశీలించారు. కార్యక్రమం జరగనున్న ప్రాంగణాన్ని సందర్శించిన ఆమె, ప్రధాన వేదికతో పాటు హెలిపాడ్ ప్రాంతాలను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, డీఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్ సిన్హా, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని హోం మంత్రి స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కార్యక్రమ ప్రాంగణం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతూ, ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని హోం మంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

## సివిల్ సప్లై గోదాము వద్ద త్రాగునీరు లేక హమాలీలు విల విల



**రావికమతం, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం సివిల్ సప్లై గోదాము వద్ద త్రాగునీటి సౌకర్యం లేక హమాలీలు విల విల లాడుతున్నారు గర్నికం పంచాయతీ పరిధిలో అగ్నిమాపక కేంద్ర వెనుక భాగంలో సుమారు 20 లక్షల రూపాయలు నిధులతో సివిల్ సప్లై సంస్థ గోదాము నిర్మించింది. దీనిని 10 ఏడాది నవంబర్లో ప్రారంభించారు. రావికమతం, బుచ్చయ్య పేట మండలాల పరిధిలో ఉన్న రేషన్ డిపోలకు బియ్యం పంచదార తదితర నిత్యవసర సరుకులు ఇ గోదాము నుంచి ప్రతినెల పంపిస్తున్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు 15 మంది హమాలీలు ఎక్కడ పనిచేస్తున్నారు. వీరికి త్రాగునీటి సౌకర్యం కోసం బోరు నిర్మించలేదు, అలాగే విశ్రాంతి కోసం గది కూడా ఏర్పాటు చేయలేదు. వీటికోసం పలుమార్లు సివిల్ సప్లై సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీస స్పందన లేదని హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు.




## ఈవీఎం గోదాముల తనిఖీ

### – భద్రతపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక సమీక్ష



**నెల్లిమర్ల, మార్చి 20, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లాలోని ఈవీఎంల భద్రతను పర్యవేక్షించే క్రమంలో భాగంగా, శుక్రవారం నెల్లిమర్లలోని ఈవీఎం గోదాములను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తనిఖీ చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ ఈ పర్యటన చేపట్టారు. గోదాములకు వేసిన సీల్స్, తాళాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిపించి, లోపల ఉన్న యంత్రాల నిల్వను పరిశీలించారు. గోదాం షట్టర్లకు అమర్చిన సీల్స్ సక్రమంగా ఉన్నాయో లేదో స్వయంగా పరిశీలించారు. గోదాం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును సమీక్షించారు. ఫుటేజీని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తి బాబు, ఇంచార్జి ఆర్‌డిఓ డి. వెంకటేశ్వర రావు, తహసీల్దార్ కె.శ్రీకాంత్ నాయకులు పి.లక్ష్మీ వరప్రసాదరావు, సముద్రపు రామారావు, డి.గౌరీశంకర్, బివి రామారావు, టి.శ్రీనివాసరావు, టివి రమణ, పి.అచ్చుంనాయుడు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌గా మారుతున్న పోలీస్ క్వార్టర్స్ స్థలం

### – పట్టించుకోని పోలీసులు



**పూసపాటిరేగ, మార్చి 20 (మేజర్ న్యూస్) :** పూసపాటిరేగ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ క్వార్టర్స్ స్థలం ప్లాస్టిక్ వ్యర్థాలతో దర్శనమిస్తున్న పోలీసులు అటువైపు తొంగి చూడడం లేదు. పోలీస్ స్టేషన్కు సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్‌కు గత పదివేల కిందట సేకరించారు. ఈ స్థలానికి మొదటలో ఫెన్సింగ్ వేసినప్పటికీ పరిసర ప్రాంతాలకు చెందినవారు ఫెన్సింగ్‌ను కూడా తొలగించి యదేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడ్డారు. తర్వాత కాలంలో స్థలం ఆక్రమణలకు గురికావడంతో పోలీసులు చొరవ తీసుకుని రెండోసారి పెన్సింగ్ వేశారు. ఈ టెన్సింగ అనంతరం జిల్లా ఎస్పీతో కూడా రిబ్బన్ కటింగ్ చేయించారు. ఫెన్సింగ్ తో పాటు గేట్లను కూడా ఏర్పాటు చేసిన ఈ స్థలంలో క్వార్టర్స్ నిర్మాణాలు కాకపోయినప్పటికీ ఆహ్లాదకరమైన మొక్కలు పెంచి సుంద్రీకరించవలసి ఉంది. కానీ స్థలం ఆరుబయట బహిర్ భూమిగా మారుతుండగా, స్థలం లోపలి కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్చలవిడిగా పరిసర ప్రాంతాలకు చెందిన వారు వినియోగిస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు పోలీస్ క్వార్టర్స్‌కు చెందిన స్థలాన్ని ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

### – డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు





**రామభద్రపురం, మార్చి 20 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలనలో దూసుకుపోతోందని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో సచివాలయం, రైతు సేవా కేంద్రం, వెల్నెస్ సెంటర్, వంగపండువలసలో వాటర్ ట్యాంకు భవనాలను శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి ప్రజల మన్ననలు పొందడంలో రాష్ట్ర ప్రభుత్వం వందశాతం విజయం సాధించిందన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఐటీ రంగంఎంతగానో అభివృద్ధి సాధిస్తుందని, ఎన్నో వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుత ఎన్న ఈ ప్రభుత్వానికి అందరూ మద్దతు తెలపాలని కోరారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం మద్దతుదారులను గెలిపించాలని అన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకత్వం ఉండడం వల్లే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అలాగే రామభద్రపురం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశామని తెలిపారు. రొంపల్లి గ్రావ ఎంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. అలాగే బైపాస్రోడ్డు నిర్మాణం, మూడు చెరువులకు మదుములు నిర్మిస్తామని అన్నారు. వంగ పండు వలసకు బీటీ రోడ గానీ, సిమెంట్ రోడ్డుగానీ నిర్మిస్తానని తెలిపారు. జూన్ నాటికి పారాది బ్రిడ్జి పూర్తి చేస్తామని అన్నారు. అంతకు ముందు రొంపల్లి గ్రామానికి వచ్చిన ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే బేబీనాయనలకు ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి శంకరరావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. మేళతాళాలలో మహిళలు నుదిటిన తిలకం దిద్ది హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, తెలుగుదేశం నాయకుడు అల్లాడ భాస్కరరావు, సర్పంచ్ పెంటమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు, రొంపల్లి ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి శంకరరావు, పంచాయ తీరాజ్ డీఈ అప్పారావు, ఎంపీడీవో రత్నం, నర్సాపురం సర్పంచ్ కోట వెంకటనాయుడు, శిష్టు సీతారాంపురం సర్పంచ్ ప్రతినిధి కర్రోతు వెంకన్న, రామభద్రపురం ఎంపీటీసీ సభ్యులు వసంతుల తిరుపతిరావు, భవిరెడ్డి చంద్రా, ఏఎంసీ డైరెక్టర్ ప్రతినిది గొర్లె రామారావు, మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పన్నుల వసూళ్లు శతశాతం చేయాలి

### – డీఎల్డీవో కిరణ్ కుమార్



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** బొబ్బిలి డివిజన్లో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 31లోగా ఇళ్ల పన్నులు వసూళ్లు శతశాతం చేయాలని డివిజనల్ డవలప్మెంట్ ఆఫీసర్ ఎం. కిరణ్ కుమార్ ఆదేశించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఈ పన్నుల వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామభద్రపురం మండలంలో వసూళ్ల శాతం పెంచాలని, ఇప్పటి వరకు రూ.17.50 లక్షలు వసూళు చేయాలని సూచించారు. ఈ ఇళ్ల పన్నుల వసూళ్లకు టీములు ఏర్పాటు చేసి ఒక్కొక్క సచివాలయం పరిధిలో ఎఫ్ఎను ఒక టీముగా, పీడీవోను ఒక టీముగా సుమారు 15 టీములు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వివిధ సర్వేలపై కూడా సమీక్షించారు. ఈ కార్యక్రమం లో డుమా ఏపీడీ రమామణి, ఎంపీడీవో రత్నం, ఈవోపీఆర్డీ వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో నాగతులసి, ఏవో సన్యాసిరావు, సీనియర్ అసిస్టెంట్ చొక్కావు శ్రీరాములునాయుడు, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 2026-27 జనాభా గణనపై అవగాహనా సదస్సు



**లక్కవరపు కోట, మార్చి 21 (మేజర్ న్యూస్) :** మండలంలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు 2026-27 ఏడాదికి జనాభా గణన నిర్వహించెందుకు గాను ముందస్తుగా ఎన్యూమిరేషన్ బ్లాక్ విభజన పై అవగాహనా సదస్సు ఎంపీడీఓ ఆఫీస్ సమావేశ మందిరం లో తహసీల్దార్ టీ రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సచివాలయం అలాగే పంచాయతీ అధికారులతో ఏఎస్ఓ కృష్ణ శుక్రవారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అయన ప్రతి గ్రామం లో గల 200 ఇళ్లను ఒక బ్లాక్ గా విభజించి ఆయా బ్లాక్‌లో సుమారు 800 మంది కి మించకుండా ఉండేలా జనగణనకి బ్లాక్ వైస్ లిస్టులు తయారు చేసి సిద్ధంగా ఏ విదంగా ఉంచాలో వివరించారు ఈ విదంగా ఎన్యూమరేషన్ బ్లాక్‌లు సిద్ధం అయ్యాక ప్రభుత్వం నియమించిన ఏనుమరేటర్‌లు జనగణన నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. 2011లో జనగనన జరిగింది ఇప్పుడు 15 ఎల్లకి మళ్ళీ జనాభా లెక్కలు తయారు చేయనున్నారు. ఈ సారి కులం వారి జనగణన చేయనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు అంటే ప్రతి ఒక్కరి కులం సేకరించి జనాభా లెక్కల్లో పొందుపర్చుడము ద్వారా కచ్చిత మైన రాజకీయ అలాగే ఇతర రిజర్వేషన్‌లు ఆయా కులాలు వారికీ అమలు చేసే వీలు ఉంటుంది అనేది ప్రభుత్వం ఆలోచనగా భావించాలి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ రమేష్ డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ ఆర్ఐ సన్యాసి రావు అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు విఆర్ఓలు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# పోలీసు కమిషనర్ దూకుడు..!!

➪సీపీ ప్రజలకు ఇచ్చిన నెంబర్ తో సమాచారం జోరు ➪ప్రజలు ఇచ్చే సమాచారం తో బట్టబయలు చేసిన సీపీ ➪ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ➪ గంటల వ్యవధిలో కేసుల చేధన ➪ సమస్యల పరిష్కారంలో సత్వర స్పందన ➪ హడావిడికి దూరం ➪ అసాంఘిక శక్తులపై దృష్టి ➪ నగరవ్యాప్తంగా పెరిగిన పోలీసు నిఘా ➪ నగర శివారు ప్రాంతాలలో కొనసాగుతున్న పోలీసు గస్తీ ➪సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు ➪ నేరస్తులకు నిద్ర లేకుండా చేస్తున్న సిపి

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేరస్తుల పాలిట సింహ స్వప్నంలా మారారు. తన దృష్టికి వచ్చిన కేసులపై సీరియస్ గా స్పందిస్తూ, ఆ కేసుల పురోగతిలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. ప్రజలకు సత్వర న్యాయం చేయడమే తన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. పోలీసులను ఆశ్రయించిన అందరికీ న్యాయం జరిగేలా చూస్తున్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూ విశాఖలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం తనమీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, విశాఖలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా శాయశక్తుల కృషి చేస్తున్నారు. క్లిష్ట తరమైన కేసులను త్వరితగతిన చేధించడంలో ఆయనకు ఆయనే సాటి. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా, విజయవంతంగా పలు కేసులను పరిష్కరించడంలో ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయం. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, దోపిడి దొంగలు, రౌడీ గ్యాంగ్ ల ఆగడాలకు ఆయన చెక్ పెడుతున్నారు. కొట్లాటలు, దౌర్జన్యాలు, దోపిడీలు ,దొంగతనాలు, హత్యకేసులలో విచారణ వేగవంతం చేసి కేసులను త్వరగా చేదిస్తున్నారు. గంటల వ్యవధిలో నిందితులను కటకటాల వెనక్కి పంపిస్తున్నారు. ఏ విషయంలో కూడా ఆయన ఎవరిని ఉపేక్షించడం లేదు. సిపిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నగరంతో పాటు నగర శివారులలో కూడా పూర్తిస్థాయిలో పోలీస్ గస్తీ ఏర్పాటు చేశారు. నేరస్తులపై అలాగే అనుమానితులపై నిఘా ఉంచారు. సిపిగా విశాఖకు వచ్చిన తర్వాత చాలావరకు గంజాయి కేసులు తగ్గుముఖం పట్టాయి. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి మాఫియా పై ఉక్కు పాదం మోపారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారిపై గంజాయి నిలవ ఉంచిన వారిపై గంజాయి విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తూ అరెస్టులు చేస్తున్నారు. అదేవిధంగా నేరస్తులపై ఎంత కఠినంగా ఉంటారో, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్న పోలీసులపై కూడా ఆయన అంతే కఠినంగా ఉంటారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులపై విచారణ జరిపి, నిజ నిర్ధారణ అయితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారు. విశాఖలో పేకాట స్థావరాలపై, కోడిపందాల బరులపై, బెల్ట్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపడుతూ నిందితులను కడకటాల వెనక్కి పంపిస్తున్నారు. ప్రజలకు సత్వరమే న్యాయం చేసేందుకు తన వాట్సప్ నెంబర్ ను కూడా



అందరికీ ఇవ్వడం జరిగింది. ప్రజలకు స్థానిక పోలీస్ స్టేషన్లలో న్యాయం జరగకపోయినా, ఎటువంటి సమస్యలలో ఉన్న, ఫోన్ నెంబర్ ద్వారా తనను నేరుగా సంప్రదించాలని పరిష్కారం కోసం తాను మరింత చొరవ చూపించి, ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇవ్వడంతో ప్రజలకు మరింత ధైర్యం వచ్చింది. ప్రజా సమస్యలను సావధానంగా వింటూ, ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటూ, పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని ఆయన మరింత పెంచారు. ఆయన ప్రజల కోసమే పనిచేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. వివాద రహితుడుగా ఉంటూ, అజాతశత్రువుగా గుర్తింపు పొంది, అందరివాడుగా మన్ననలు పొందుతూ, ఉత్తమ పోలీసు అధికారిగా మరింత ఖ్యాతి పొందారు. తనకు పోలీసు ఉన్న అధికారుల నుంచి అలాగే ప్రజా ప్రతినిధుల నుంచి, ప్రజల నుంచి ఎన్ని ప్రశంసలు వచ్చినా సరే పొంగిపోకుండా, ఎప్పుడు తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సహ అధికారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మరోవైపు సామాజిక సేవలో కూడా ముందు ఉంటూ ఎంతోమందికి అండగా నిలిచారు. ముఖ్యంగా నిరాశ్రయులకు ఆయన చేస్తున్న సహాయం మరువలేనిది. రోడ్లపై, బస్ స్టాప్ లలో, ఫుట్పాత్ ల మీద ఉన్న వారిని గుర్తించి వారిని సమీప షెల్టర్లకు తరలించి, ఆశ్రయం కల్పిస్తున్నారు. అక్కడితో ఆగకుండా వారి వివరాలను తెలుసుకొని వారిని బంధువులకు అప్పగిస్తున్నారు. ఇలా ఎంతోమందిని వారి కుటుంబాలతో కలిపారు. ఈ సందర్భంగా బాధితులు అలాగే కుటుంబ సభ్యులు సిపి ఔదార్యాన్ని, మానవత్వాన్ని, మంచితనాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## గోపాలపట్నంలో కార్డన్ అండ్ సెర్చ్





**విశాఖ క్రైం, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా నిత్యం కమిషనరేట్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నారు.తాజాగా గోపాలపట్నం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో గోపాలపట్నం పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేయడంతో పాటు వాహనాలను పరిశీలించారు. తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని ఆరు వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ప్రజలకు చట్టాలను పాటించాలని కోరారు.రౌడీ షీటర్ల ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.అనుమానం వచ్చే వాహనాలు రికార్డులు పరిశీలించారు. కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిచడం తో పోలీసులు పనితీరు మరోసారి ప్రజల్లో ఉన్నట్లు కనిపిస్తుంది.

## మహిళ లకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం

**– పెందుర్తి పోలీసులు ప్రత్యేక డ్రైవ్**



**విశాఖ క్రైం, మేజర్‌న్యూస్:** మహిళలకు భద్రత ముఖ్యంగా విద్యార్థుల రక్షణ తోడుగా ఉండే శక్తి యాప్ పై పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మి సిబ్బందితో కలిసి పెందుర్తి జంక్షన్ పరిసర ప్రాంతాల్లో, ముఖ్యంగా కళాశాలల సమీపంలోని బస్టాప్‌ల వద్ద విద్యార్థులతో ముఖాముఖీ అయి శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే "శక్తి యాప్" వినియోగంపై వివరంగా తెలియజేసారు. యాప్ ద్వారా పోలీసులకు తక్షణ సమాచారం చేరడం, వెంటనే సహాయం అందించడం వంటి అంశాలను వివరించారు. వేధింపులకు గురైన వారు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని చెప్పారు. విద్యార్థుల సమాచారాన్ని గోప్యంగా ఉంచి, బాధితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని పోలీసులు భరోసా ఇచ్చారు. మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు పోలీసులపై నమ్మకం మరింత బలపడేలా చేయడం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

## ఉగాది రోజు జాబ్ క్యాలెండర్ ప్రకటన... కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

**: ఎంపీ భరత్‌లి**

**విశాఖపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం యువత ఆకాంక్షలను గౌరవించిన కీలక నిర్ణయమని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ అన్నారు. సోషల్ మీడియా వేదికగా నిరుద్యోగ యువతకు అభినందనలు తెలియజేస్తూ ఆయన సందేశం విడుదల చేశారు. జాబ్ క్యాలెండర్ ద్వారా 10,060 ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించడం పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు. క్రమబద్ధమైన విధానంతో నోటిఫికేషన్లు విడుదల చేయడం వల్ల అభ్యర్థులు విశ్వాసంతో పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం కలిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో యువతకు అర్థవంతమైన అవకాశాలు సృష్టించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. యువత అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఇంటా ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ ఎంపీ భరత్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.






# ప్రజల ఆకాంక్షల మేరకు రైల్వే హాల్టులు

➢ హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ లో విశాఖ – గుణపూర్ పాసింజర్ రైలు హాల్ట్ ను ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు






**కోటబొమ్మాళి, మార్చి 20, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకే రైల్వే హాల్టుల కోసం కృషి చేయడం జరిగిందని ఇందులో భాగంగానే సుదీర్ఘ కాలంగా నిరీక్షణలో ఉన్న ప్రతిపాదనలను కొలిక్కి తీసుకువచ్చే విధంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సంప్రతింపులు జరిపి హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ లో విశాఖ – గుణపూర్ పాసింజర్ రైలు హాల్ట్ ను సాధించామని వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. హరిశ్చంద్రపురం వద్ద హాల్ట్‌ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1996లో దివంగత నేత, అప్పటి కేంద్ర మంత్రివర్యులు కింజరాపు ఎర్రన్నాయుడు ఈ ప్రాంత రైల్వే సమస్యలపై వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. పార్లమెంట్ వేదికగా గళం వినిపించారు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు గాను రూ. 602 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# 30న మూలపేట పోర్టు సందర్శన

**– మాజీ డిప్యూటీ సీఎం కృష్ణదాస్– మబుగాంలో పాతపట్నం నియోజకవర్గ నేతలతో సన్నాహక భేటీ**



**పోలాకి, మార్చి 20, మేజర్‌న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన మూలపేట పోర్టును ఈ నెల 30వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థాయి అధికార బృందం సందర్శించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడించారు. శుక్రవారం పోలాకి మండలం మబుగాంలో పాతపట్నం నియోజకవర్గ నేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గ సమన్వయకర్త రెడ్డి శాంతితో కలిసి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలోనే మూలపేట పోర్టు పనులు 85 శాతం మేర అత్యంత వేగంగా పూర్తయ్యాయని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే విధంగా, వలసల నివారణే యు ధ్యేయంగా జగన్ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారని కొనియాడారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, మిగిలిన 15 శాతం పనులను పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. కనీసం ట్రయల్ రన్ కూడా నిర్వహిం లేని స్థితిలో ప్రభుత్వం ఉండటం దారుణమన్నారు. జిల్లా అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉత్తరాంధ్రకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో కలిసి పోర్టును సందర్శించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రాంతీయ యాత్ర ద్వారా జగన్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత పనుల జాప్యాన్ని ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. 30వ తేదీన జరగనున్న ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# గేట్‌లో ఆర్జీయూకేటీ శ్రీకాకుళం విద్యార్థుల ప్రతిభ





**ఎచ్చెర్ల, మార్చి 20 మేజర్ న్యూస్:** జాతీయ స్థాయి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (గేట్)–2026 ఫలితాల్లో శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో ఈసీఈ విభాగంలో సాయి గణేష్ గొండు 31వ ర్యాంకు సాధించగా, సీఎస్ఈ విభాగంలోఇంటూరి ఉమేష్ చంద్ర 77వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. వీరితో పాటు సుమారు 20 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంద్ర అమరేంద్ర కుమార్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషి మరిందరికి ఆదర్శం కావాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ముని రామకృష్ణ పేర్కొన్నారు. డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వివిధ విభాగాల అధిపతులు, అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యల పరిష్కారం

**–ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, మార్చి 20, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బార్ నిర్వహించడం వలన ప్రజా సమస్యలను సులువుగా పరిష్కరించడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో ఎమ్మెల్యే నివాసం వద్ద శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన పలు వినతులను స్వీకరించి, సమస్యలు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రతి వినతిపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ప్రజా దర్బార్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించినందుకు కూటమి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

# వైసీపీ విష ప్రచారాన్ని ప్రజల నమ్మరు..



**– కళింగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రోణంకి..**

నరసన్నపేట మార్చి 20 మేజర్ న్యూస్ : రాష్ట్ర కళింగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణమ నాయుడు నరసన్నపేట క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్, అమలు చేయడమే గాక యువగళం పాద యాత్ర లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం. అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గత ఏడాది మెగా డిఎస్సి , పోలీస్ రిక్రూట్ మెంట్, ఇతర శాఖలలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఈ సంవత్సరం జాబ్ మేళా లో 10060 ఉద్యోగాలు కల్పించాలని నోటిఫికేషన్ విడుదల చేశారు, దివ్యాంగశక్తి లో దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి,వారికి సహాయకులుగా ఉన్నవారికి 50శాతం రాయితీ కల్పించారు, వైయస్సార్సీపి పెటియ మ్ బాచ్ చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని,తల్లిని ,చెల్లిని, బాబాయిని, చక్రము తిప్పిన విజయ సాయిరెడ్డిని ,ఇలా అందరిని గౌరవించని వ్యక్తి ప్రజలు బాగోగులు చూస్తారని నమ్మకము ఎలా ఉంటుంది?కాబట్టి వైసీపీ పెటియమ్ బాచ్ విషప్రచారం మానుకోవాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కూటమి సర్కార్ పనిచేస్తుందని, ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని, వైసీపీ నాయకులకు కాన రాకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని రోణంకి కృష్ణన్నాయుడు అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవు పలికారు.




# లక్ష్మీప్రసాదశర్మకు ఉగాది పురస్కారం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీకోట దుర్గమ్మ ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మిప్రసాదశర్మకు ఉగాది పురస్కారం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్రెడ్డి చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఈ ఉగాది పురస్కారం అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మేరకుదార్లపూడి లక్ష్మీప్రసాదశర్మకు ఆలయ ఈవో వి.వి. సూర్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈయనతో పాటు అవార్డు పొందడం పట్ల ఆలయ సిబ్బంది, కుటుంబసభ్యులు, అభిమానులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# సాలూరు ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారం

## - 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి







**పాచిపెంట/సాలూరు, మార్చి 20 (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ, దశాబ్దాల కల నేటితో నెరవేరింది. అత్యుత్తమ వైద్య సేవలను స్థానికులకు అందుబాటులోకి తీసుకువస్తూ, సుమారు రూ.17 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల అత్యాధునిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం అత్యంత ఘనంగా ప్రారంభించి, ప్రజలకు అంకితం చేశారు. 2019లో ఎమ్మెల్సీగా ఈ ఆసుపత్రి భవనానికి భూమి పూజ చేసి, నేడు కూటమి ప్రభుత్వంలో మంత్రిగా అయ్యి అదే ఆసుపత్రిని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రి పనుల పూర్తికి అదనంగా మరో కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గిరిజన ప్రాంతాలకు సంజీవని లాంటిదని అన్నారు. గతంలో కేవలం 30 పడకలకే పరిమితమైన పాత ఆసుపత్రి వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడే వారని, అత్యవసర పరిస్థితుల్లో 60 కిలోమీటర్ల దూరంలోని విజయనగరం లేదా 120 కిలోమీటర్ల దూరంలోని విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు. సకాలంలో వైద్యం అందక ఒక్కోసారి ప్రాణాపాయ స్థితి వచ్చేదని అన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా సాలూరుతో పాటు పాచిపెంట, మక్కువ, రామ భద్రపురం మండలాల్లోని సుమారు లక్ష మంది గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఒడిశా సరిహద్దు ప్రాంత వాసులకు కూడా ఇది అత్యవసర సేవల కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలుస్తూ సుమారు రూ.2 కోట్ల విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పరుగులు పెట్టించి, యుద్ధ ప్రాతిపదికన ఈ ఆసుపత్రిని సిద్ధం చేశామని ఆమె పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటికీ అనారోగ్యం వస్తే నాటు వైద్యం లేదా సంప్రదాయ చికిత్సల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. అటువంటివి మాని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. మన ప్రాంతంలో ఏరియా ఆసుపత్రితో పాటు సుమారు 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రతి సచివాలయ పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని గుర్తుచేశారు. వైద్యులు ప్రతి నెలా గ్రామాలకు వచ్చి తనిఖీలు చేస్తున్నారని, కాబట్టి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వైద్యం పొందవచ్చన్నారు. గిరిజన ప్రాంతాల నుండి వచ్చే రోగులకు కేవలం మందులు ఇచ్చి పంపడం కాకుండా, వ్యాధి రావడానికి గల మూల కారణాన్ని గుర్తించి చికిత్స అందించాలన్నారు. రోగులతో కనీసం రెండు మూడు నిమిషాలు మాట్లాడి, వారి ఆహారపు అలవాట్లు, జీవనశైలిని తెలుసుకోవడం ద్వారా వారికి మరింత మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ మౌలిక సదుపాయాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు :** ఆధునిక సౌకర్యాలు,నిపుణులైన వైద్యులతో అందుబాటులోకి వచ్చిన ఈ ఆసుపత్రి సాలూరు నియోజకవర్గ ఆరోగ్య రంగంలో ఒక మైలురాయిగా నిలవనుంది. “మా ప్రాంతానికి ఇది ఎంతో అవసరమైన సదుపాయం” అంటూ స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రి కృషిని కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణ రావు, ఇతర వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గంకి చెందిన లబ్ధిదారులకు అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది ‘సీఎం రిలీఫ్ ఫండ్’ నుండి వచ్చిన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులుకు పాలకొండ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారునకు ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అందజేశారు. పాలకొండ నియోజకవర్గంలో గల సీతం పేట మండలం మర్రిమాను గూడా గ్రామంకి చెందిన ఊయిక సూర్యారావుకి రూ.62038 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. అలాగే వీరఘట్టం మండలం ఎంరాజపురం గ్రామానికి చెందిన దర్రు అమూల్యకి రూ.17141 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు.ఈయన తో పాటు ఉదయాన భాస్కర్, మాచర్ల అనిల్, రమణ తదితరులు వున్నారు.

## మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను

# పరామర్శించిన సీతానగరంనాయకులు



**సీతానగరం మార్చి 20 (మేజర్ న్యూస్) :** మాజీమంత్రి, శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణను మాజీ ఎమ్మెల్యే సవరపు జయమనితో పాటు సీతానగరం మండలానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు శుక్రవారంనాడు పరామర్శ చేశారు. బొత్స ఆరోగ్య సమా చారాన్ని తెలుసుకోవడంతోపాటు కొద్దిసమయం ఆయనతో పలుఅంశాలపై మాట్లాడారు. బొత్సను కలిసిన వారిలో సవరపు రామారావు, నడిమింటి రామకృష్ణ, నారాయణరావు, తిరుపతి నాయుడు, మాధవ నాయుడు. ఆర్మీ పార్థసారథి కోటేశ్వరరావు. రత్నాకర్. ప్రసాద్ పాత్రుడు తో పాటు పలువురు నాయకులు వున్నారు.

# సర్వేలో గుర్తించిన వ్యాధి లక్షణాల నిర్ధారణ త్వరగా జరగాలి

## ఎన్.సి.డి, ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



**సీతానగరం, మార్చి20 (మేజర్ న్యూస్) :** ఎన్.సి.డి , ఆర్.బి.ఎస్.కె సర్వే, స్క్రీనింగ్ లలో వైద్య సిబ్బంది గుర్తించిన వ్యాధి లక్షణాల నిర్ధారణ త్వరగా జరిగేలా వైద్యాధికారులు కార్యాచరణ చేయాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. నీలకంఠాపురం గ్రామంలో సంచార చికిత్సా శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందులు,వైద్య పరీక్షలు పరిశీలించి, ఏ ఏ సమస్యలకు చికిత్స అందజేశారో రికార్డులో తనిఖీ చేశారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై గ్రామస్తులతో మాట్లాడారు. సర్వే , స్క్రీనింగ్‌లు ఏ మేరకు పూర్తి చేశారో ఆన్లైన్ నమోదు పరిశీలించారు. అనంతరం గ్రామంలో పాఠశాలను సందర్శించి ముస్తాబు, ఇతర ఆరోగ్య అంశాలపై విద్యార్థుల పరిజ్ఞానాన్ని గమనించారు. విద్యార్థుల ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగరు,క్యాన్సర్ లక్షణాలు గుర్తించే లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే, 4డి లక్షణాలు గుర్తించే లక్ష్యంగా ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి సంచార చికిత్సా శిబిరాలలో ఎప్పటికప్పుడు వైద్యాధికారులు నిర్ధారణ జరిపి తదుపరి చికిత్సా, పర్యవేక్షణ జరిగేలా త్వరగా కార్యాచరణ చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. క్యాన్సర్ లక్షణాలతో గుర్తించిన వారిని తప్పనిసరిగా పిఓయు కేంద్రాల్లో తుది నిర్ధారణ జరిగేలా చూడాలన్నారు. దీర్ఘకాలిక రోగులను ప్రతీ నెలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీకాంత్, వైద్య సిబ్బంది జె.జయలక్ష్మి,104 సిబ్బంది ఉన్నారు.

# మంచినీటి పథకాల పరిసరాల్లో పరిశుభ్రతకు చర్యలు

**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్ న్యూస్ :** పంచాయతీ పరిధిలో రక్షిత మంచినీటి పథకాలతో పాటు మంచి నీటి బోరుబావులు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని మండల పరిధిలోని చినగుడబ గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు అన్నారు.మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిలి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును నిర్వహించా రు.ఈసందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమము యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిం చారు.అదే విధముగా పరిసరాల పరిశుభ్రతతో ఎటువంటి వ్యాధులు ప్రబలవని తెలియజేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామం లో ఎటువంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేలా పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## బొబ్బిలి నియోజకవర్గంలో రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 200: మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన పేద ముస్లింలకు బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని, నాలుగు మండలాలు, పట్టణంలో ఉన్న సుమారు 600 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. గోధుమ పిండి, బియ్యం, పంచదార, సేమ్యా, జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి గల కిట్లను పంపిణీ చేయడం జరిగింది.తమకు గత ఐదేళ్లగా బేబీనాయన ప్రతి రంజాన్ పండుగకు ఈ తోఫాను అందిస్తున్నారని, నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులు బేబీనాయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనగణన పక్కాగా చేపట్టాలి : తహశీల్దార్ కె.శ్రీకాంత్



**నెల్లిమర్ల, మార్చి 20 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ పథకాల రూప కల్పనకు, అభివృద్ధి ప్రణాళికలకు ప్రాధాన్యతనిచ్చే జనగణన ప్రక్రియను తప్పులు లేకుండా నిర్వహించాలని తహశీల్దార్ కె.శ్రీకాంత్ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం ఎంపిడిఓ కె. రామకృష్ణ రాజు అధ్యక్షతన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ, జనాభా లెక్కల సేకరణ అనేది కేవలం అంకెలు వేయడం కాదని, అది దేశ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామంలో పర్యటించి ఇళ్ల సంఖ్య, కుటుంబ సభ్యుల సంఖ్య, స్త్రీ, పురుషులు, పిల్లల వివరాలు ప్రజల జీవన ప్రమాణాలు, గృహ వసతులు, అక్షరాస్యులు, నిరక్షరాస్యుల గణాంకాలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఉద్యోగులు, నిరుద్యోగుల వివరాలు సేకరించాలి, వ్యవసాయ రంగంపై ఆధారపడిన వారు, పశు సంపద వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎం.సత్యనారాయణ, ఏఎస్ఓ, వివిధ గ్రామాల విర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## పాతరేగ, కొత్తరేగ మధ్య కాజ్వే నిర్మాణం చేపట్టాలి



**రామభద్రపురం, మార్చి 20 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని పాతరేగ, కొత్తరేగ మధ్య ఏడొంపులగెడ్డపై కాజ్వే నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెద్దింటి పైడిపునాయుడు ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడుకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని శిష్మ సీతారాంపురం గ్రామంలో శుక్రవారం ఆయన దృష్టికి ఈ సమస్య తీసుకువచ్చారు. ఇక్కడ కాజ్వే నిర్మాణం వల్ల సుమారు 9 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని, వర్షాకాలంలో ఈ ప్రాంత ప్రజలు ఈ నది దాటలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఈ కాజ్వే నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీ నాయన, టీడీపీ నాయకులు మడక తిరుపతినాయుడు, కర్రోతు తిరుపతిరావు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంపై అవమానకర వ్యాఖ్యలు చేసిన గరికపాటి

### వెంటనే విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్



**బొబ్బిలి, మార్చి 20 (మేజర్ న్యూస్) :** విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గరికపాటి తక్షణమే క్షమాపణలు చెప్పాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి బి.రవి కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుం బాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుకు కీలక ఆధారమని ఆయన తెలిపారు.విద్యార్థులు కేవలం కోడిగుడ్డు కోసం పాఠశాలకు వస్తున్నారని చేసిన వ్యాఖ్యలు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఖండించారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని,ఆ హక్కును వినియోగించుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన లేకుండా వ్యాఖ్యానించడం తగదన్నారు.

పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు విద్యా కొనసాగింపుకు అవసరమని పేర్కొన్నారు.తక్షణమే నారా లోకేష్ ఈ అంశంపై స్పందించి విద్యార్థుల సంక్షేమ పథకాలపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గరికపాటి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పకపోతే జిల్లా వేపితంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## రైతన్నల చెంతకు పాలన

### టెక్కలి, చంద్రమ్మపేటలో రైతన్న మీ కోసం



**నెల్లిమర్ల, మార్చి 20, మేకర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం శుక్రవారం మండలంలోని టెక్కలి, చంద్రంపేట గ్రామాల్లో ఉత్సాహంగా సాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్-ఛార్జ్ కర్రోతు బంగారు రాజు సూచనలతో కూటమి నాయకులు గ్రామాల బాట పట్టారు.

కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు రైతన్నలతో నేరుగా మాట్లాడి, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, విత్తనాలు, ఎరువుల లభ్యత, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. రైతులే రాష్ట్రానికి వెన్నెముక అని, వారి అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఈనెల 23న నక్కపల్లిలో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ జరగనుంది.

ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని యువతకు భారీ సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నెల్లిమర్ల నగరపంచాయతీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు. ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, తెలుగు యువత మండల అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు, టెక్కలి సర్పంచి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలి

### - మౌలిక సదుపాయాలు కల్పనలో శ్రద్ధ వహించాలి - మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారి రాం సుందర్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ సాధారణ సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పనిచేయాలన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి సరఫరాలో ఎటువంటి లోపాలు రాకూడదని, మంచి నీటి పైపులైనులను తనిఖీ చేయాలని, కాలువలలో పైపులైన్‌లు లేకుండా, మంచి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కాల్వలలో మురుగు నీరు నిలవకుండా పూడికలను తొలగించాలని సూచించారు. మురుగునీటిని చెరువులు, మంచి నీటి వనరులలో కలువకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నైట్ షెల్టర్‌లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.బాలస్వామి పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ ప్రభుత్వ దిశలో పనిచేస్తున్న ఎమ్మెల్యే మాధవి





**భోగాపురం, మార్చి 20, మేజర్ న్యూస్ :** ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే లక్ష్యంతో చేపడుతున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన రావడం, కొన్ని సమస్యలు తక్షణ పరిష్కారంతో పాటు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్జీ గార్లకు న్యాయం చేసే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే మాధవి తెలియజేశారు. నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం ముంజేరు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి వినిపించి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రధానంగా రెవెన్యూ రికార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు, లో-వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ స్తంభాల మార్పు, సి.సి. రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల మరమ్మత్తులపై అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీని ఎమ్మెల్యే మాధవి ఆలకించి, వెంటనే సంబంధిత రెవెన్యూ, విద్యుత్, పంచాయితీ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ సేవలు నేరుగా వారి వద్దకే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఆమె చూపుతున్న నిబద్ధతను, సమస్యల పరిష్కారంలో తీసుకుంటున్న వేగవంతమైన చర్యలను ప్రజలు ప్రశంసించారు.

# తుమ్మికాపల్లిలో ప్రపంచ టి.బి.డే వారోత్సవ అవగాహన ర్యాలీ




**కొత్తవలస, మార్చి 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల తుమ్మికాపల్లి సచివాలయం లో వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు కొత్తవలస టీబీ యూనిట్ లో క్షయ వ్యాధి పై అవేర్నెస్ కల్పించినట్లు నోడల్ పర్సన్ ఈశ్వరరావు తెలిపారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, కఫంతో పాటు రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే టీబీ గా అనుమానించవచునని తెలిపారు. 2026 థీమ్‌తో "మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ఆవిష్కరణ, నిబద్ధత కలిగిన సంఘాలు ద్వారా శక్తి తో "నివారించ వచ్చునని తెలిపారు. టీబీ వ్యాధి అంతం అదే మన పంతం,క్రమం తప్పకుండా మందులు వాడు టిబి నీ నివారించుకో, రెండు వారాలు మించి దగ్గు టీవీ కావొచ్చు నినాదం తో ర్యాలీ నిర్వహించారు. 2030 కల్లా టిబిని అంతమొందించి టిబి రహిత భారతదేశంగా ఉండాలని ప్రభుత్వ ధ్యేయం అని హెల్త్ అసిస్టెంట్ సత్యారావు ఆరోగ్య విద్య అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏస్. ఈశ్వరరావు, ఏఎన్ఎమ్ గౌరీ, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఆశ వర్కర్ వెంకట లక్ష్మి,విజయలక్ష్మి, జగదీశ్వరి, దత్తి లక్ష్మీ, మేట్స్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమం పథకాలపై బాల బాలికలకు అవగాహన

**జిల్లా స్త్రీ శిశు మహిళ సంక్షేమ అధికారిణి బాలామణి**



**తెర్లాం, మార్చి 20 (మేజర్ న్యూస్) :** పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు తమ శక్తి సంపన్నులు కావాలంటే ప్ర భుత్వం అందిస్తున్న పోషణ అభియాన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి కేవీ బాలా మణి పిలుపు నిచ్చారు. శుక్రవారం పెరు మాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మిషన్ శక్తి స్కీం మిషన్ వాత్సల్య పోషణ అభియాన్ వంటి పథకాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోషక పదార్థాలు తినాలని తద్వారా శరీర దృఢత్వం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం కిషోర్ వికాసం సఖి యువగ్రూప్స్ కోసం ఒన్ స్టాప్ సెంటర్ సర్వీసెస్ కోసం మరియు హెల్ప్ లైన్ నెంబర్ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కోసం ఉమెన్ హెల్ప్ లైన్ సై బర్ క్రైమ్ వంటి పథకాలు పైన ఆ వర్నేస్ కల్పించారు. కార్య క్రమంలో ఆమెతో పాటు జెడ్.పి. ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీదేవి బాడంగి ఐ.సి.డి ఎస్ సి.డి.పి. ఓ. ఎం.వరహాలమ్మ పలు రకాల సూచనలు సలహాలు అందించారు. అలాగే పెరు మాలి సెక్టార్ సూపర్వైజర్ టి.అపర్ణ పాఠశాల ఉపాధ్యాయులు చప్ప నాగేశ్వరరావు ఒన్ స్టాఫ్ సెంటర్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ విజయ లక్ష్మి కౌన్సిలర్ స్కూల్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించాలి




**బాడంగి, మార్చి 20 (మేజర్ న్యూస్) :** మొక్కజొన్న పంటను ప్రభుత్వం మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతులు, కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి గోపాలు గురువారం పాల్తేరు గ్రామంలో మాట్లాడుతూ, ప్రభుత్వ సూచనల మేరకు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపిన రైతులు ఇప్పుడు నష్టపోతున్నారని తెలిపారు. జిల్లాలో సుమారు 60 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా, దిగుబడి బాగున్నప్పటికీ వ్యాపారులు క్వింటాకు రూ.1600–1700 మాత్రమే ఇస్తున్నారని, అయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 ఉన్నప్పటికీ కొనుగోలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల దోపిడీని అరికట్టాలంటే ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి నేరుగా మద్దతు ధరకు పంట కొనాలని కోరారు. అలాగే ఇటీవల ఈదురుగాలులు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 23న విజయనగరం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 60 మంది మహిళలకు ఉచిత కంప్యూటర్ నైపుణ్య సర్టిఫికెట్స్ ప్రధానం






**కొత్తవలస, మార్చి 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల శారదా మెటల్స్ ఒ అల్లాయ్స్ లిమిటెడ్ వారు తమ మహిళా సాధికారత పంచాయతీ పరిధిలో గల మహిళలకార్యక్రమ ఉచిత: కంప్యూటర్ నైపుణ్యాలు, కుట్టుపని మరియు మగ్గం పనిలో శిక్షణ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది మహిళలకు శారదా మెటల్స్ యాజమాన్యం నైపుణ్య సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ శారదా స్టీల్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రతి మహిళ స్వయంగా ఉపాధి పొందాలని ఉద్దేశంతో : 2025-26 ఆర్థిక సంవత్సరంలో శారదా నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో మొత్తం 190 మంది మహిళలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు ఇందులో 70 మంది కంప్యూటర్. 120 మంది టైలరింగ్ లో శిక్షణ పొందాలని తెలిపారు ముఖ్యంగా గ్రామీణ మహిళలకు వారి గ్రామాలకు సమీపంలో ఉచిత శిక్షణను అందించి, వారు వ్యాపారాలు ప్రారంభించడానికి లేదా ఉపాధి పొందడానికి సహాయపడుతుందని తెలియజేశారు రు ఈ కార్యక్రమంలో , హెచ్. సన్యాసి రావు డీజీఎం (హెచ్ఆర్ )మరియు మనోజ్ కుమార్ ఆచార్య డీజీఎం( స్టోర్స్) జి శంకర్రావు డిప్యూటీమేనేజర్ (హెచ్ ఆర్ )మరియు ఇతర సిబ్బంది సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమకు ఉచితంగా శిక్షణ ఇచ్చి జీవనోపాధికి ఎంతో తోడ్పడిన శారదా మెటల్స్ ఒ అల్లాయ్స్ లిమిటెడ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫ్రైడే డ్రై డే సక్రమంగా పాటిస్తే జ్వరాలు మటు మాయం

**మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బండారు శ్రీనివాసరావు**



**కొత్తవలస, మార్చి 20 (మేజర్ న్యూస్) :** కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో గల రాజపాత్రునిపాలెం లో వైద్యాధికారి సీతా లక్ష్మీ ఆదేశాలు మేరకుశుక్రవారం నీటిలో ఉన్న దోమలు బ్రీడింగ్ ప్లేసెస్ లో లార్వా లను గుర్తించి ఎలిమినేట్ చేయాలని ఆదేశించినట్లు హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ తెలిపారు. ఇంటి లోపల బైట నీరు నిల్వలేకుండా కాలువల్లో నీరు వెళ్ళే టట్లు చూడాలని, నీటి తొట్టెలు, గోలేలు, కుండీలు వారానికి ఒకసారి కడిగి అరబెట్టాలని, ఓవర్ హెడ్ ట్యాంక్స్ పై మూతలు ఉంచాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు రాకుండ సాయంత్రం ఇంటి కిటికీలకు మెస్ లు అమర్చాలని, కూలర్లు, ఫ్రిజ్, ఫ్లవర్ వాజ్ లలో నీరు నిల్వలేకుండా చూడాలని ఆరోగ్య విద్య అందించారు. పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ సహకారం తో కాలువల్లో దోమలు నివారణకు ఏబేట్ మందు పిచికారీ చేయించాలని తెలిపారు.జ్వరాలు నమోదు అయితే రక్త పరీక్షలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ ఏఎన్ఎం గౌరమ్మ ఆశ వర్కర్స్ మరియమ్మ, జ్యోతిలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డే



**బాడంగి, మార్చి 20 (మేజర్ న్యూస్) :** స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డౌన్ సిండ్రోమ్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం డి. సత్యన్నారాయణ మాట్లాడుతూ, ప్రతి ఏడాది మార్చి 21న డౌన్ సిండ్రోమ్ డే నిర్వహించడానికి కారణం 21వ క్రోమోజోమ్‌లో అదనపు జత ఏర్పడటమేనని తెలిపారు. మేనరిక వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత ప్రయాణం, ఫిజియోథెరపీ, ఉపకరణాలు, రవాణా, స్టైఫండ్, హోమ్‌బేస్డ్ అలవెన్సులు, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన అనురాగ్ మానసిక దివ్యాంగ ప్రత్యేక పాఠశాల డైరెక్టర్ పిట్టు రామాంజనేయులు ద్వారా 50 మంది డౌన్ సిండ్రోమ్ దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున చెక్కులు త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ సత్యన్నారాయణ, సరిత, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొట్యాడ వారి నిశ్చితార్థ వేడుకల్లో సిరమ్మ



**విజయనగరం టౌన్, మార్చి 20, మేజర్ న్యూస్ :** భీమిలి నియోజకవర్గం, పద్మనాభం మండలం, పాండ్రంకి పంచాయతీ, ఏనుగులపాలెం గ్రామం కొట్యాడ బంగారు నాయుడు, రమణమ్మ దంపతుల కుమార్తె సాయి కుమారి నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లాపు జగన్ భీమిలి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కోట దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

## – వేడుకల్లో పాల్గొన్న మావుడి సోదరులు – 3000 అన్నసమరాధన కార్యక్రమం





**మక్కువ, మార్చి 20 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రమైన మక్కువ స్థానిక జన్ని వీధిలో కొలువైఉన్న శ్రీ కోట దుర్గమ్మ అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మక్కువ వైసిపి నాయకులు మావుడి రంగునాయుడు, మావుడి శ్రీనువాసరావు, మావుడి తిరుపతిరావు పాల్గొన్నారు. శ్రీ కోట దుర్గమ్మ ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

పండితుల మంత్రోచ్చారణల మధ్య కోట దుర్గమ్మ అమ్మవారి ని స్మరించుకుంటూ భక్తులు అమ్మవారికి దీప ధూప నైవేద్యాలు సమర్పించారు. మహిళలు కోలాటాలు నృత్య ప్రదర్శన నిర్వహించారు. పూజలో పాల్గొన్న వారికి అమ్మవారి కుంకుమ, గాజులను మహిళలకు అందజేశారు. అనంతరం సుమారు 3000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మామిడి సోదరులు చేతుల మీదగా ప్రారంభించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.

# వ్యాదుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యం

– జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ – వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ – హెచ్‌పివి టీకా వివరాలు అడిగి తెలుసుకున్న డిఐఓ





**గరుగుబిల్లి, మార్చి 20 (మేజర్ న్యూస్) :** వ్యాదుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యమని, ఇందు కోసం ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పార్వతీపురం మన్యం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును శుక్రవారం పరిశీలించడంతో పాటు, గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమానికి సంబంధించి పలు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో రక్షిత మంచినీటి పథకాలు మంచినీటి బోరు బావులు సమీపంలో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. లార్వా ఉనికి కోసం నీటి నిల్వలు,ఇంటి పరిసరాల్లో నీటి తొట్టెలు పరిశీలించారు. అదే విధంగా వైద్య సిబ్బంది ఎప్పటికపుడు ఫీవర్ సర్వే జరపాలని, సకాలంలో జ్వర నిర్ధారణ జరగాలని ఆదేశించారు. స్థానికులకు వ్యాదులు, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాల్లో దోమలు పెరుగుదలకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని, వాడకపు నీటి తొట్టెలని ప్రతీ మూడవ రోజు ఖాళీ చేసి మళ్లీ తాజాగా నింపాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములపై మూతలు పూర్తిగా ఉంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించిన అనంతరం హెచ్‌పివి టీకా గురించి వైద్యాదికారి డాక్టర్ తిరుమలప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు బాలికలకు వేసిన హెచ్‌పివి టీకా వివరాలను డాక్టర్ తిరుమలప్రసాద్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్, ఆప్తాలమిక్ అసిస్టెంట్ టి.శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, చింతాడ ఉదయకుమారి, అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆహ్లాదకర వాతావరణంలో రోగులకు వైద్య సేవలు అందించే దిశగా

# పి.హెచ్.సీలను తీర్చిదిద్దడమే లక్ష్యం : డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు







**పార్వతీపురం రూరల్, మార్చి 20 : మేజర్ న్యూస్ :** ఆరోగ్య కేంద్రాలను సందర్శించే రోగులకు ఆహ్లాదకర వాతావరణం అందించే దిశగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు అన్నారు. పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎన్.సి.డి అధికారి డా.టి.జగన్ మోహనరావుతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి విభాగం, వార్డు, ల్యాబ్, ఫార్మసీ పరిశీలించారు. రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకొని, వారు సంతృప్తి చెందే దిశగా వైద్య సేవలు అందించాలన్నారు. హెచ్.పి.వి వ్యాక్సిన్‌ను పరిశీలించారు. టీకా లక్ష్యం, ఎంతమంది బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరిగిందని తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కాన్పు కోసం అడ్మిట్ అయిన గర్భిణీ ఆరోగ్యాన్ని వార్డులో పరిశీలించారు. ఆసుపత్రి లోపల, బయట ఆవరణలను పరిశీలించారు. పి.హెచ్.సీను ఆహ్లాదకరంగా, సుందరీకరణ గా తీర్చిదిద్ది ముస్తాబు కై సిద్ధం కావాలన్నారు. రోగులకు వైద్యం తో పాటుగా వారికి మానసిక ప్రశాంతత, సాంత్వన చేకూర్చే దిశగా ఆసుపత్రి వాతావరణం ఉండాలన్నారు. ప్రజారోగ్యమే ధ్యేయంగా తమ వినూత్న ఆలోచనలతో జిల్లా కలెక్టర్ ఆర్.ఆర్.బి.పురంలో ఈ మధ్యే ప్రారంభించిన పిహెచ్సీ ముస్తాబు కార్యక్రమాన్ని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరును పరిశీలించారు. దోమల లార్వా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వివరాలు వి.సి హెచ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి.అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు, వైద్యాధికారి డాక్టర్ జి.ధరణి, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటనాయుడు, జయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్







**గరుగుబిల్లి, మార్చి 20 (మేజర్ న్యూస్) :** యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర విద్యా శాఖ ఐటి శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఉగాది పండుగ సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) వెల్లడించారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో శుక్రవారం స్థానిక విలేకరులతో ఎంపీపీ ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 10,060 ఉద్యోగాల భర్తీకి ఉగాది పండుగను పురస్కరించుకుని జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీని నిర్వ హించడం జరిగింద న్నారు. ఇకపై ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా ఉద్యోగాల ప్రకటన పండుగలా నిర్వహించడం జరుగుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జాబ్ క్యాలెం డర్ విడుదల చేస్తూ ఇచ్చిన మాటను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ నిలబెట్టు కున్నారని ఎంపీపీ ఉరిటి రామా రావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు తెలిపారు.

## ఇంటి పన్నులు, కుటుంబ సర్వేను పరిశీలించిన అధికారులు




**సీతానగరం మార్చి 20 (మేజర్ న్యూస్) :** ఇంటి పన్నుల వసూళ్లను, కుటుంబ సర్వేను వేగవంతంగా పూర్తిచేయాలని ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఏఓ వెంకటరావు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ, శివప్రసాద్‌లు తెలిపారు. మండలంలోని పలు పంచాయతీలను శుక్రవారంనాడు వారు సందర్శించి ఇంటిపన్నులు వసూలు, యుఎఫ్ఎస్ సర్వే గురించి సమీక్ష చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధముగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పెదబోగీల మేజర్ పంచాయతీలో ఈఓ రమేష్, సెక్రెటరీ సుధారాణి, సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఇంటి పన్నుల వసూళ్లను చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడేను పరిశీలించిన అధికారులు



**సీతానగరం మార్చి 20 మేజర్ న్యూస్ :** మండలంలో పలుగ్రామాల్లో మూడోశుక్రవారం జరిగిన ఫ్రైడే డ్రైడేను ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఏఓ వెంకటరావు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ, శివప్రసాద్‌లు, వైద్యులు ఉషారాణి, పావని, శ్రీకాంత్‌లు వైద్యసిబ్బంది సందర్శించి ర్యాలీలు నిర్వహించి, కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు...

: డి.ఎస్.పి అభిషేక్..




**పాడేరు, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని పాడేరు డిఎస్పి అభిషేక్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలో గంజాయి సాగు రవాణాను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఒరిస్సా పోలీసులతో సంయుక్త తనిఖీలు నిర్వహించి గంజాయి రహిత సమాజానికి కృషి చేస్తున్నామన్నారు. ఒరిస్సా సరిహద్దుల నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా కు సంబంధించిన పలు రహదారులను గుర్తించడం జరిగిందని ఆ రహదారులలో నిఘా వ్యవస్థ నిత్యం పనిచేస్తుందని అన్నారు. అక్రమ మాదకద్రవ్యాలు గంజాయి రవాణా అరికట్టేందుకు ఆంధ్ర ఒరిస్సా పోలీస్ అధికారులు సంయుక్త కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గంజాయి రవాణా, సాగు చట్టరీత్యా నేరమని ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాడేరు, జి మాడుగుల సిఐలు పాల్గొన్నారు.

# పశు సంరక్షణపై సర్కారు ప్రత్యేక దృష్టి



**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** తమ కూటమి ప్రభుత్వం పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సియ్యారి. దొన్నుదొర అన్నారు. మండలంలోని పెదలబుడు గ్రామ మేజరు పంచాయతీ కేంద్రంలో ప్రత్యేక ఉచిత పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటయింది. ఈ ఉచిత ప్రత్యేక పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన దొన్ను దొర పశువులకు గాలి కుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంరక్షణ వ్యవసాయంలో ఒక భాగమని చెప్పారు. ఇటీవల కాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి ఎక్కువగా సోకుతుందని, దాని నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా నేడు ప్రతిచోట పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ శిబిరాలను గిరిజన రైతులు సద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు. పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే వైద్యలను సంప్రదించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల కోసం మొబైల్ వెహికల్స్ కూడా ఉన్నాయని, వాటి సేవలను కూడా వినియోగించు కోవాలన్నారు. గిరిజన రైతులు పాడి పశువుల సంరక్షణ కోసం సంబంధిత అధికారుల సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు తీసుకొని పాటించాలని ఎస్. దొన్నుదొర కోరారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్. మహాదేవ్, ఏఎంసి చైర్ పర్సన్ బొరిబొరి. లక్ష్మి, మండల మహిళా మాజీ అధ్యక్షురాలు వంతల. ద్రౌపతి, ఎంపీటీసీ ఎల్బి. భీమరాజు, టిడిపి నాయకులు కిల్లో. కుమార్, బోయి. దామోదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై ఏకలవ్యలో అవగాహన




**డుంబ్రిగుడ, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఏకలవ్య పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల భద్రతకై ప్రభుత్వం,, పోలీసులు తీసుకున్న చర్యలపై విద్యార్థినిలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ గంజాయి రవాణా చేయడం, సేవించడం వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన పరచడంతో పాటు వాటి వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన పరిచారు. వచ్చే వేసవి సెలవులలో విద్యార్థినిలు విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు గురి కావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకురండి!



**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదలబుడు గ్రామ మేజర్ పంచాయతీ కేంద్రంలో గ్రంథాలయాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి. దొన్నుదొర ఆదేశించారు. పెదలబుడు గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన గ్రంథాలయాన్ని పది రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ పెట్టెలి. దాసుబాబుకు సూచించారు. 2014 - 2019వ సంవత్సరం వరకు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దత్తత గ్రామమైన పెదలబుడులో ఆయన గ్రంథాలయాన్ని మంజూరు చేశారు. అప్పట్లో కొద్దిపాటి నిర్మాణ పనులు మిగిలిపోవడంతో గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర ఆదేశాలు జారీ చేశారు. దాతల సహకారంతో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలని ఆయన శుక్రవారం లైబ్రరీని పరిశీలించి న అనంతరం సూచించారు. గిరిజన ప్రాంత యువతకు ఉపయోగపడాలనే సంకల్పంతో ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ఈ లైబ్రరీని మంజూరు చేశారని, అయితే పనులు జరుగుతున్న సమయంలోనే ఎన్నికల రావడంతో ప్రారంభోత్సవానికి నోచుకోలేదని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీని నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. సర్పంచ్ దాసుబాబు అనేక సార్లు అప్పటి పాలకులు అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని, ఈ మేరకు గ్రంథాలయం ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఆయన చెప్పారు. ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్శాఖ మంత్రి డిప్యూటీ సీఎం కొణిదెల. పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీలకు జీవం పోస్తున్న నేపథ్యంలో పంచాయతీ నిధులతోనూ, దాతల సహకారంతోనూ మిగిలిపోయిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ కు ఆదేశించినట్టు ఆయన తెలిపారు. అత్యంత ఆహ్లాదంగా లైబ్రరీని తయారు చేయాలని సూచించినట్లు పచెప్పారు. నాలుగవ తరగతి ఉద్యోగుల దగ్గర నుంచి ఐఏఎస్ వరకు ఎవ్వరికీ ఏ పుస్తకం కావాలన్నా ఎక్కడ ఈ లైబ్రరీలో అందుబాటులో ఉంటుందనే విధంగా అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచేలా అన్ని సౌకర్యాలతో ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ముందుకు నడుస్తున్నామన్నారు. మరో 10 రోజుల్లో అన్ని పనులు పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. దీనికి అవసరమనుకుంటే ప్రభుత్వంతో మాట్లాడటం... దాతల సహకారం తీసుకోవడం కూడా జరుగుతుందని దొన్నుదొర చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డుంబ్రిగుడ శ్రీను శెట్టి కి డాక్టరేట్



**డుంబ్రిగుడ, మార్చి 20, మేజర్‌న్యూస్:** విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్టాటిక్స్ ప్రొఫెసర్ బి మునిస్వామి ఆధ్వర్యంలో సమ్ అప్లికేషన్స్ అఫ్ అడ్వాన్స్ ఎకనామెట్రిక్ కౌంట్ డేటా రిగ్రేషన్ మోడల్స్ పెర్టిలిటీ ప్యార్టన్స్ అనే అంశంపై పరిశోధన చేయగా స్థానిక మండల కేంద్రంలోని డుంబ్రిగూడ గ్రామానికి చెందిన శెట్టి శ్రీనుకు విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయనకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆ డిపార్ట్ మెంట్ లోని అధ్యాపకులు ,స్కాలర్లు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఆయన భవిష్యత్తులో విద్య, వృత్తి. ప్రస్థానంలో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా సిజేరియన్ ద్వారా జరిగే ప్రసవాల శాతం సుమారు 21 శాతం పెరిగినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది. దీంతో పాటు అదనంగా వివిధ పరిశోధనల ఆధారంగా 2030 నాటికి 29 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఈయన చేసిన పరిశోధనలో 15 నుండి 49 ఏళ్ల గల మహిళల ఆరోగ్య పరిస్థితులు సాధారణ ప్రసవానికి అనుకూలమని పరిశోధించారు. దీంతో పాటు మహిళల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలను, దీనిపై అవగాశ కల్పించడం ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేయడం, అవసరమైన సైజీరియన్ సెక్షన్ ప్రసవాలను తగ్గించవచ్చని ఈ రీసెర్చ్ యొక్క లక్ష్యమిమని, తద్వారా మహిళల ఆరోగ్యం మెరుగు పడి కుటుంబ సంక్షేమం, జనాభా వృద్ధి పరంగా సానుకూల ప్రభావాలు కలుగవచ్చని ఈ రీసెర్చ్ లో తేలినట్లు డాక్టరేట్ పొందిన శ్రీను తెలిపారు.

# గిరిజన నాయకుడు లైకోన్ మృతి



**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** గిరిజన సంఘం నాయకుడు, సంఘ సేవకుడు బాక. లైకోన్ శుక్రవారం మృతి చెందారు. అనారోగ్యానికి గురైన ఈయన చికిత్స పొందుతూ మరణించారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన సంఘం నాయకుడు చికిత్స కోసం మైదాన ప్రాంతంలోని ఆసుపత్రిలో చేరినప్పటికీ పరిస్థితి విషమించింది. దీంతో చికిత్స పొందుతున్న ఆసుపత్రిలోనే బాధిత గిరిజన నాయకుడు తుది శ్వాస విడిచి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంఘ సేవకుడు, గిరిజన సంఘం నాయకుడు మృతి చెందడం పట్ల లోతేరు, ఇరిగాయి పంచాయతీల్లోని గిరిజన గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరినీ అమితంగా ప్రేమించే నాయకుడు మరణించడంతో షెడ్యూల్ తెగలోని అన్ని కులాల గిరిజనులు కంటతడి పెట్టారు. రెండు పంచాయతీలకు చెందిన గిరిజనులు శోకసముద్రంలో మునిగిపోయారు. లోతేరు మారుమూల గ్రామంలో వారపు సంత ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన బాక. లైకోన్ ఉజ్వల్ల సంస్థ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గిరిజన సంఘం నాయకుడు మరణించడం పట్ల గిరిజన ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, పాత్రికేయులు, గిరిజన సంఘం నాయకులు, ఏసుప్రభు దైవ సేవకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను సిపిఎం, గిరిజన సంఘం నాయకులు కిల్లో. సురేంద్ర, పొద్దు. బాలదేవ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి. శంకరరావు, డుంబ్రిగుడ ఎంఈఓ శెట్టి. సుందరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలగంజి. సోమేశ్వరరావు, పరామర్శించి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడికి ప్రార్థించారు.

## గోపాలపట్నంలో క్షయవ్యాధిపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహణ



**గోపాలపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** గోపాలపట్నం టీబీ యూనిట్ పరిధిలోని ఇందిరానగర్ 92వ వార్డులో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా క్షయవ్యాధిపై అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ వి. శ్రీనివాసరావు, సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్‌వైజర్ జి. వెంకటరమణ, టి.బి హెల్త్ విజిటర్స్ జి. కరుణ, గో. వెంకటరావు, కె. శ్రీనివాస్, ఏఎన్ఎం ఎన్. శాంతి, హెల్త్ సెక్రటరీ, అగనవాడి టీచర్ ఎన్ భారతి, తదితరులు పాల్గొన్నారు. మరియు ఆశా కార్యకర్తలు యు.వి. లక్ష్మీ, ఈ. నాగమణి , శ్యామలదేవి పాల్గొని ప్రజలకు క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాచలం, పరమేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి క్షయవ్యాధి నిర్మూలనపై సందేశాలు ప్రజలకు తెలియజేశారు.

## ముగిసిన షర్మిలమ్మ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర

**- రాజన్న రాజ్యం కోసం ప్రజల ఎదురుచూపు**

**- ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్**



**డాబాగార్డెన్స్, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గత నెల 2వ తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర' ఈ నెల 18న విజయవంతంగా ముగిసింది. ఈ యాత్రలో కీలక భూమిక పోషించిన ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్, డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాత్ర విశేషాలను వెల్లడించారు. ఈ యాత్ర మొత్తం 32 రోజుల పాటు నిరాటంకంగా సాగిందన్నారు. సుమారు 9 వేల కిలోమీటర్ల మేర ప్రయాణించి, రాష్ట్రవ్యాప్తంగా 48 గ్రామాలను షర్మిల రెడ్డి సందర్శించారని చెప్పారు. క్షేత్రస్థాయిలో రైతులు, రైతు కూలీలు మరియు సామాన్య ప్రజల కష్టాలను షర్మిల స్వయంగా అడిగి తెలుసుకున్నారన్నారు. యాత్రలో ఎదురైన సమస్యలపై షర్మిల రెడ్డి స్పందించిన తీరును కమలాకర్ కొనియాడారు. గ్రామాల్లోని సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిపై ప్రత్యేకంగా స్పందించి, ఆ సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజల నుంచి విశేష ఆదరణ పొందారని పేర్కొన్నారు. ఇది పార్టీ శ్రేణులకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో మళ్ళీ రాజన్న రాజ్యం రావాలంటే షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావాలన్నది ప్రజల బలీయమైన ఆకాంక్ష గా కమలాకర్ పేర్కొన్నారు. అది త్వరలోనే నెరవేరుతుందన్న నమ్మకం కాంగ్రెస్ శ్రేణులందరికి ఉందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కమలాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త సూర్యనారాయణ, సీనియర్ నాయకులు ఉమ్మడి భాస్కర్ రావు,కస్తూరి వెంకట్రావు,స్పోర్ట్స్ సెల్ రంగనాయకులు పాత్రుడు, గణేష్, రాజేష్ ఇతర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీఐటీయూ నేత వెంకటేశ్వరరావు కన్నుమూత



**సాగర్ నగర్, మార్చ్ 20, మేజర్‌న్యూస్:** డాక్‌యార్డ్ ఎస్.ఏ.ఎక్స్ (రాూశ) విభాగం సీఐటీయూ నాయకులు, 'జంజీర్'గా సుపరిచితులైన కామ్రేడ్ జ్యేష్ఠ వెంకటేశ్వరరావు (62) శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల సీపీఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మరణం కార్మిక రంగానికి తీరని లోటని సీపీఎం నేత ఎం. జగ్గునాయుడు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కోరిక మేరకు ఆయన భౌతిక కాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం కేజీహెచ్ మెడికల్ కాలేజీకి అప్పగించనున్నారు. ఈ రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు ఎండాడ పెట్రోల్ బంక్ రోడ్డులోని వివేకానంద కాలనీ నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభమై, మెడికల్ కాలేజీకి చేరుకుంటుందని కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమంలో సిపిఎం.సీనియర్ నాయకులు సుధాకర్.శాస్త్రి.సాగర్ నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రగాఢ సంతాపన తెలియజేశారు.

## గ్రీన్ బెల్ట్ ఆక్రమణ

**- దుర్గాదేవి విగ్రహం ఏర్పాటు**



**విశాఖపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** నగరంలో జాతీయ రహదారి పొడవునా ఉన్న గ్రీన్ బెల్ట్ ప్రాంతాన్ని ఏదో ఒక చోట ఆక్రమణ గురవుతూనే ఉంది. రకరకాల దుకాణాలు వెలుస్తున్నాయి. మరికొందరు ఆ స్థలాన్ని ఆక్రమించి శాశ్వతంగా సొంతం చేసుకునే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అందులో భాగంగా జాతీయ రహదారిని ఆనుకొని 54 వార్డు, బిర్లా జంక్షన్ దాటాక లక్ష్మీ నగర్ వద్ద చిన్న షెడ్డు వెలిసింది. ఇందులో దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా పూజలు కూడా చేస్తున్నారు. ఆ స్థలాన్ని శాశ్వతంగా ఆక్రమించేందుకే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ,జివిఎంసి అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ షెడ్ ను వెంటనే తొలగించకపోతే ఈ రోడ్లో రాకపోకలు కూడా సాధ్యం కాదని, ఇబ్బందులు వస్తాయని, గ్రీన్ ఫీల్డ్ ఆక్రమణ జరుగుతుందని పేర్కొన్నారు.


## భారత్ ఉపఖండం లలో అరసం ప్రభావం ఎంతో ఉంది

**- ఆచార్య కె.ఎన్.వై.పతంజలి కథలు పుస్తకం ఆవిష్కరణ**



**విశాఖపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** అరసం (ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్) ప్రభావం భారత్ ఉపఖండం లో ఎక్కువగా ఉందని, దేశానికి నిర్దేశం చేసింది అరసమే అని యూపీఎస్సీ పూర్వ సభ్యులు ఆచార్య కేఎస్ చలం అన్నారు. ఠాగూర్ ,జోవహార్ లాల్ నెహ్రూ తో పాటు కాంగ్రెస్, సోషలిస్టు గ్రూపులన్నీ అరసంతో పనిచేసాయి అని తెలిపారు. పాకిస్థాన్ ఏర్పడిన కొత్త లో ఫైజల్ అహ్మద్ ఫైజల్ అనే అభ్యుదయ కవి ఆ దేశంలో "ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్"(అరసం ) ను ప్రాచుర్యం లోకి తెచ్చారు అన్నారు. అనంతరం యుగాన్ని వర్షాన్ని నిషేధించాలని చెప్పారు. ప్రస్తుతం మతం మనిషి ఈ మధ్య వర్షం వ్యాను పెరిగితేనే ఈ ఘర్షణను తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. పతంజలి కథల పుస్తకం ఆవిష్కరించడం చాలా మంచి కార్యక్రమం అన్నారు.అరసానికి ప్రాపంచిక దృక్పథం ఉందన్నారు. అభ్యుదయానికి, ఆధ్యాత్మికానికి మధ్య ఉన్న వైవిధ్యాన్ని సాహితీ వేత్తలు చెప్పగలరన్నారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశాఖ పౌర గ్రంథాలయంలో 90 వ వార్షికోత్సవం జరిగింది. బసు పోతన స్వాగతోపన్యాసము చేసారు. ఈ సభకు అధ్యక్షత వహించిన అరసం విశాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ అరసం కథకు కవితకు దిశా నిర్దేశం చేసిందన్నారు ప్రధాన వక్త, జాతీయ అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ అరసం 90 సంవత్సరాలు ప్రయాణంలో ప్రగతిశీలమైనది, దీనికి ఉత్తర ప్రదేశ్ లో బీజం పడిందన్నారు . , ప్రేమచంద్ సహకారం, సరోజినీ నాయుడు ఆశీస్సులు అరసం కు ఉన్నాయన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ అరసం తో కలిసి పని చేసారన్నారు. .అరసం గొప్ప ప్రణాళికతో ప్రారంభమైందన్నారు. సాహితీవేత్తల విధులను అరసం నిర్దేశిస్తుందన్నారు. మనిషిని కేంద్ర బిందువుగా చేసుకొనే సాహిత్యం రావాలని అరసం కోరుకుంది అన్నారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ, పాఠకులు తగ్గుతున్న ఈ రోజుల్లో పాఠకులను పెంచడానికి, అరసం కృషి చేస్తుందన్నారు. యువతరం కోసం ఒక ప్రయోగం మేమే చేసి , తక్కువ ధరకు పుస్తకాలు అందజేస్తున్నామని ఉద్ఘాటించారు. పొలిశెట్టి రామకృష్ణ, అప్పన్న చిరంజీవి ప్రజానాట్యమండలి గీతాలు ఆలపించారు. వల్లూరు శివప్రసాద్ ప్రచురించిన కె.ఎన్.వై.పతంజలి కథలును ప్రఖ్యాత కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు ఆవిష్కరించారు. మిత్ర సాహితీ వర్మ, పతంజలి కథా పుస్తకాన్ని సమీక్షిస్తూ, 1971 నుండి పతంజలి కథలు రాసారని, ముందు ఆనాటి పరిస్థితులను తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. సమాజంలో పతంజలి కోరుకున్న మార్పును కథల్లో పతంజలి గుప్పించారని వివరించారు. మరణమృదంగం కథను విశ్లేషిస్తూ, ఇందులో రచయిత సృజనాత్మకత కనిపిస్తుందని వివరించారు. ఈ సభలో శరత్ చంద్ర జ్యోతిశ్రీ, అరసం రాష్ట్ర కార్యదర్శి, అడపా రామకృష్ణ అధ్యక్షులు విశాఖ రచయితల సంఘం, శేఖర మంత్రి ప్రభాకర్ అధ్యక్షులు సహృదయ సాహితి,డా.డి.వి.సూర్యారావు విశాఖ సాహితి, ఆచార్య వెలమల సిమ్మన్న దళిత సాహిత్య పీఠం,డా మాటూరి శ్రీనివాస్ సమతా సాహితీ ఆత్మీయ సందేశం అందించారు. పి శ్యామ్ సుందర్ వందన సమర్పణ చేశారు.

## మాజీ వాలంటీర్ ను పరామర్శించిన చిన్న శ్రీను



**పద్మనాభం, మార్చి 20, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన మాజీ వాలంటీర్ కనకల గౌరినాయుడు ను భీమిలి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పరామర్శించారు. గత ప్రభుత్వంలో గౌరినాయుడు వాలంటీర్ గా విశేష సేవలు అందించారు. ఇటీవల గౌరినాయుడు ఓ ప్రమాదానికి గురై కాలు దెబ్బతినడంతో గౌరినాయుడు కు ప్రమాదం జరిగిన విషయాన్ని చిన్న శ్రీను తెలుసుకుని కృష్ణాపురంలోని ఆయన స్వగృహానికి వెళ్లి గౌరినాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గౌరినాయుడు కు ధైర్యాన్ని చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పార్టీ కి సేవలందించిన కార్యకర్తలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపిపి కంటుబోతు రాంబాబు,మండల వైసీపీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, స్థానిక వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా అటవీ దినోత్సవం



**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటవీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలు జరిపారు. కళాశాల అధ్యాపకుడు పి. నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అటవీశాఖ అరకులోయ రేంజి అధికారి బొ౹్రా.కోటేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా అటవీ రేంజి అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవుని సర్వతో ముఖాభివృద్ధి అడవులతోనే ముడిపడి ఉందన్నారు.మా వంతు బాధ్యతగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ సంరక్షణ కోసం పలు రకాల కార్యక్రమాలు చేపడుతూ అడవులను నిరంతరం కాపాడే ప్రయత్నం చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.అడవుల సంరక్షణకు అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలు అవసరమని ఆయన చెప్పారు.ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కృష్ణం నాయుడు మాట్లాడుతూ అభివృద్ధికి, ఆశ్రయానికి,సుస్థిరతకు అనుకూలంగా ఉండే మొక్కలు నాటి అడవులను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పాచిపెంట.ఉద్దంగి మాట్లాడుతూ మొక్కలు నాటే అంశంపై,అడవుల అభివృద్ధిపై గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అడవులు, వృక్షాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోలేని వారంతా వాటిని నాశనానికి కారకులవుతున్నారని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.వృక్షశాస్త్ర అధ్యాపకుడు బి.లచ్చన్న మాట్లాడుతూ అంతర్జాతీయ అటవీ దినోత్సవం-2026 థీమ్ అడవులు,ఆర్థిక వ్యవస్థలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో యూజీనియా అలంకార మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్స్ వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, అధ్యాపకులు డాక్టర్ ఎం. కృష్ణమోహన్, పి.సుందరరాణి, వి. కామేశ్వరరావు, ఎస్. రాజు, ఎస్.సోంబాబు, బోటని విద్యార్థినీ, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 4 వినతులు



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 4 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని సమావేశ మంత్రంలో డీసీపీలు రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, మధుసూదన రావు లతో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించుటకు గాను ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 4 వినతులను డీసీపీలు ప్రజల నుండి స్వీకరించడం జరిగినదని, అందులో భీమిలి జోనుకు 02, పెందుర్తి జోనుకు 01, గాజువాక జోనుకు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ధిత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** సీఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ. 7.43 లక్షల విలువైన చెక్కులను ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న ఆనందపురం, పద్మనాభం, జీవీఎంసీ 1, 5 వార్డులకు చెందిన 9 మందికి ఆర్థిక సాయం చెక్కులు అందించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ చెప్పారు. గతం కంటే ఎంతో వేగంగా సీఎం సహాయ నిధి అందుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, తమ్మిన సూరిబాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, దండి వెంకటేష్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, కాకర రమణ, కురుమిన లీలావతి, సూరాల సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీడిసీఏ లీగ్‌లో పోలీస్ జట్టు ఘన విజయం



**మధురవాడ, మార్చి 20, మేజర్‌న్యూస్:** వీడిసీఏ నిర్వహిస్తున్న ఇన్స్టిట్యూషనల్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో విశాఖ పోలీస్ క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది.శుక్రవారం పి.ఎం.పాలెం బి-గ్రౌండ్‌లో సన్ ఇన్స్టిట్యూషన్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 113 పరుగుల తేడాతో విజయం కేతనం ఎగరేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన సిటీ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసింది. జట్టులో వీ. త్రినాథ్ అద్భుతంగా ఆడుతూ 46 బంతుల్లోనే 109 పరుగులు 15 ఫోర్లు, 5 సిక్సర్లు చేసి జట్టుకు భారీ స్కోరు అందించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సన్ ఇన్స్టిట్యూషన్స్ జట్టు 15.4 ఓవర్లలో 130 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ జట్టులో రోహిత్ 39 పరుగులు, ఎస్. కృష్ణ 33 పరుగులు చేశారు. సిటీ పోలీస్ బౌలర్లలో కే. శివ కేశవ 5 వికెట్లు 5/26, టి. ఉమా మహేశ్వర రావు 4 వికెట్లు 4/27 తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో సిటీ పోలీస్ జట్టు 113 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

## గాజువాక లో 'కలర్స్ 2.0' ప్రారంభం

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ హీరోయిన్ ఈషా రెబ్బ
– 54వ బ్రాంచీ లాంచ్ చేసిన 'కలర్స్ హెల్త్ కేర్ – అత్యుత్తమ టెక్నాలజీతో 'కలర్స్ 2.0' వెల్నెస్ సేవలు –కలర్స్ యాజమాన్యం



**విశాఖపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** ప్రముఖ వెల్నెస్, హెల్త్‌కేర్ సంస్థ 'కలర్స్' తన నూతన కాన్సెప్ట్ బ్రాంచ్ 'కలర్స్ 2.0'ను విశాఖపట్నం గాజువాకలో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హీరోయిన్ ఈషా రెబ్బ రిబ్బన్ కట్ చేసి బ్రాంచ్‌ను ఆవిష్కరించారు. ఇది సంస్థకు చెందిన 54వ బ్రాంచ్ కావడం విశేషం. ఈ సందర్భంగా ఈషా రెబ్బ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, అందంపై శ్రద్ధ అత్యంత అవసరమని పేర్కొన్నారు. బరువు తగ్గడం, జుట్టు, చర్మ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కలర్స్ సంస్థ సేవలు ఇప్పటికే అనేక మందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు. కలర్స్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ, గాజువాకలో బ్రాంచ్ ప్రారంభించడం తమకు ఆనందంగా ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలను అప్‌డేట్ చేస్తూ 'కలర్స్ 2.0' రూపంలో అత్యాధునిక సాంకేతికతను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. యూఎస్ ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన టెక్నాలజీతో అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, గాజువాక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా అనుభవంతో నమ్మకాన్ని సంపాదించిన కలర్స్, ఇప్పుడు మరింత ఆధునిక సేవలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆరోగ్యంగా, అందంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరికీ తమ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ, కలర్స్‌ను ఉత్తమ వెల్నెస్ క్లినిక్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. బరువు తగ్గడం, ఆరోగ్య సంరక్షణ, అందం పరిరక్షణలో ప్రత్యేక సేవలను అందిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 51 మంది డెర్మటాలజిస్టులతో సేవలు అందిస్తున్న ఏకైక వెల్నెస్ సంస్థగా కలర్స్ ప్రత్యేకత సాధించిందని అన్నారు. 5ఎం మీడియా జైదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## బీజేపీలోకి ప్రముఖుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్)

– బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సమక్షంలో జాయిన్ అయ్యేందుకు సన్నాహాలు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 20, మేజర్‌న్యూస్:** ప్రముఖ సంఘ సేవకుడు, వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు. శనివారం ఉదయం 10గంటల 20నిముషాలకు విశాఖపట్నంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ సమక్షంలో ఆయన కాషాయ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి నుంచి సుమారు 100కు పైగా కార్లతో భారీ ర్యాలీగా ఎం.వి.ఆర్ బయలుదేరనున్నట్లు సమాచారం. ఆయన వెంట భారీ సంఖ్యలో సన్నిహితులు, అభిమానులు, ఆయన సేవల వలన లబ్ధి పొందిన సామాన్యులు తరలివెళ్లనున్నారని భోగట్టా. అనకాపల్లి అభివృద్ధి లక్ష్యంగా ఎం.వి.ఆర్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వలసలు నివారించాలి.. పనులు కల్పించాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న డిమాండ్**

**దేవరాపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వ్యవసాయ కూలీల వలసలు నివారించాలని, ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంబించాలని, పాత పద్దతిలో పనులు చేయించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న డిమాండ్ చేసారు. శుక్రవారం దేవరాపల్లి మండలం లోని వలస పోతున్న గిరిజన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడారు. అనకాపల్లి జిల్లా లోని నాన్ షేడ్యూల్డ్ ఏరియాలో పనులు లేక వేలాది మంది గిరిజనులు వలసలు పోతున్నారని తక్షణమే పనులు ప్రారంభించి వలసలు



నివారించాలని డిమాండ్ చేసారు. ఇప్పటి వరకు ఉపాధి హామి చట్టంకు అమలుకయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించేదని తెలిపారు. చట్టంలో మార్పులు వల్ల దేశ వ్యాప్తంగా వ్యవసాయ సంక్షోభం కరోనా లాంటి




విపత్తులు నేపథ్యంలోను కోట్లాది మంది గ్రామీణ ప్రాంత ప్రజానీ కానికి ముఖ్యంగా మహిళలు, దళితులు, గిరిజన ఆదివాసులకు ఈపథకం జీవనాడిగా అంది వచ్చిందని తెలిపారు. అటు వంటి చట్టాన్ని మోడీ ప్రభుత్వం 2025 లో తీసు కొచ్చిన వి.బి గ్రామ పథకం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్వభావాన్నే పూర్తిగా నీరు గార్చేసిందని తెలి పారు. అధికార చౌర్యం మూలంగా నిరుద్యోగం మరింత తీవ్రతరమై వలసల పెరుగుదలకు దారి తీస్తుందని,అందోళన వ్యక్తం చేశారు గ్రామీణ ప్రాంత పేదలు తిరిగి భూస్వాముల,వడ్డీ వ్యాపారుల విషపు కోరలకు బలి కావాల్సి ఉంటుందని అన్నారు వలసలు నివారణకు కూలిలలు ఆర్థిక పరిస్థితి మెరుగు పడేందుకు పకడ్బందిగా చేసిన చట్టాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వ పూర్తిగా నిర్వీరియం చేస్తుందన్నారు. దీని ప్రబావంతో కూలీలు వలస బాట పడుతున్నారని తెలిపారు వెంటనే వలసలు నివారించాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## కోలాటం బృందానికి చీరలు పంపిణీ



**దేవరాపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:**మండలంలోని వాలాబు పంచాయతీ సర్పంచి పోడెల వెంకటలక్ష్మి, సత్యన్నారాయణ(బుజ్జి), కోలాట బృందానికి చీరలు పంపిణీ చేశారు. గిరిజన గ్రామాల్లో మహిళా కోలాట బృందాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గ్రామ సర్పంచి వెంకటలక్ష్మి, బుజ్జి దంపతులు శుక్రవారం ఈ బృందానికి చీరలు అందజేశారు. ఈ సందర్భంగా కోలాట బృంద సభ్యురాల్లు, గ్రామస్తులు, సర్పంచి దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో వర్షపు జల్లులు



**దేవరాపల్లి, మర్చి 20, మేజర్‌న్యూస్ :** ఉగాది పర్వదినంతో మొదలైన వర్షపు జల్లులతో పల్లెలు పులకరిస్తున్నాయి. మామిడి పింజలు, జీడి పిక్కల సాగు రైతుల ఒకపక్క ఆనందం, మరోపక్క పంట పోతుందేమో అన్న భయం రైతన్నల్లో మొదలైంది. శుక్రవారం సాయంత్రం కూడా ఒకసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో కాయగూరల రైతులు, అపరాల పంటలు సాగు చేస్తున్న రైతులకు కొంత ఉపశమనం కలిగిన, పోత దశలో ఉన్న పంటలు ఈ వర్షాలు కారణంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే వాతావరణంలో ఈ మధ్యకాలంలో వేడిగా ఉండటంతో ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరైన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు

## సిమెంట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



**పాయకరావుపేట మార్చి 20 మేజర్‌న్యూస్:**పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ నిర్మాణానికి శుక్రవారం కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,టిడిపి మండలం అధ్యక్షుడు చింపలపు పద్దు,టిడిపి టౌన్ అధ్యక్షులు యాళ్ళ వరహాలుబాబు,కంకిపాటి వెంకటేశ్వరావు, బొంది కాశి విశ్వనాథ్,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్ యాదవ్, సత్యవరం గ్రామం శాఖ అధ్యక్షుడు వడ్డాది వాసు,సిద్ది రెడ్డి నాగేశ్వరావు,కంకిపాటి సంజూ, పెదిరెడ్డి శ్రీ రామ్,గోళ్ళ సన్యాసిరావు,బొలిశెట్టి నాగేశ్వరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్‌లి



**నర్సీపట్నం మార్చి 20 మేజర్‌న్యూస్:** స్థానిక కోమటి వీధిలో వేంచేసియున్న 18వ శతాబ్దం నాటి చారిత్రాత్మక శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామి వారి తిరువీధి మహోత్సవం, అనంతరం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొంటానని ఈ సందర్భంగా తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై గోదాము వద్ద త్రాగునీరు లేక హమాలీలు విలవిల



**రావికమతం మార్చి 20 మేజర్‌న్యూస్:** మండల కేంద్రం సివిల్ సప్లై గోదాము వద్ద త్రాగునీటి సౌకర్యం లేక హమాలీలు విల విల లాడుతున్నారు గర్నికం పంచాయతీ పరిధిలో అగ్నిమాపక కేంద్ర వెనుక భాగంలో సుమారు 20 లక్షల రూపాయలు నిధులతో సివిల్ సప్లై సంస్థ గోదాము నిర్మించింది. దీనిని 10 ఏడాది నవంబర్లో ప్రారంభించారు. రావికమతం, బుచ్చయ్య పేట మండలాల పరిధిలో ఉన్న రేషన్ డిపోలకు బియ్యం పంచదార తదితర నిత్యవసర సరుకులు ఇ గోదాము నుంచి ప్రతినెల పంపిస్తున్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు 15 మంది హమాలీలు ఎక్కడ పనిచేస్తున్నారు. వీరికి త్రాగునీటి సౌకర్యం కోసం బోరు నిర్మించలేదు, అలాగే విశ్రాంతి కోసం గది కూడా ఏర్పాటు చేయలేదు. వీటికోసం పలుమార్లు సివిల్ సప్లై సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీస స్పందన లేదని హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

## వరి అగ్గి తెగులు నివారణకు వ్యవసాయ అధికారులు పరిశీలన



**మునగపాక మార్చి 20 మేజర్‌న్యూస్** మండలం లో వాడ్రాపల్లి గ్రామంలో రైతులు వేసిన వరి పొలాల్లో అగ్గి తెగుళు వస్తుండడంతో వాటిని పరీక్షించేందుకు బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం , శాస్త్రవేత్త రమణమూర్తి , మండల వ్యవసాయ అధికారి జోష్ణ కుమారి వరి పొలాలను సందర్శించారు. వరి పొలాలలో అగ్గి తెగులు గుర్తించడం జరిగిందని తెలిపారు, ఈ . అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 మీ. లీ ఒక లీటరు నీటికి లేదా అజాక్స్టోబిన్ 1.5 గ్రా ఒక లీటరు నీటికి పిచికారి చేయాలని సిఫార్సు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగ్ రావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మల్ల మల్లయ్య నాయుడు, రైతులు పాల్గొన్నారు

## వ్యవసాయ పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**దేవరాపల్లి, మర్చి 20, మేజర్ న్యూస్ :** అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఉమామహేశ్వరరావు , డాక్టర్ చంద్రశేఖర్ స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్.వై. కాంతమ్మతో కలిసి మండలంలోని మారేపల్లి, తెనుగుపూడి, దేవరాపల్లి వివిధ గ్రామాల్లో క్షేత్ర పరిశీలన చేసి వివిధ పంటలను పరిశీలించారు .ముఖ్యంగా నువ్వుల పంట పూతదశలో ఉన్నది కాబట్టి ప్రస్తుత పడిన కొద్దిపాటి వర్షాలకు పంటకు అనుకూలమా, కాదా అనే విషయం రైతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పిందె దశలో ఉన్న వేరుశనగ, కార్సీ దశలో ఉన్న చెరుకు పంటను పరిశీలించారు. వేరుశనగ పంటలో అక్కడక్కడ మొక్కలు చనిపోవడం జరుగుతుందని గమనించి ఎక్సో కొనజోల్ 1 లీటరు / 2 ఎం. ఎల్ మందును, అలాగే ప్రొపి కొనజోల్ 1లీటర్ కు / 1 ఎం. ఎల్ మందును మొక్కలు మొదలు తడిసే విధంగా పిచికారి చేయాలని సూచించారు. రాబోవు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా నీరు బయటకు పోయే విదంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## “తప్పులు మీరు చేసి నింద మాపైనా



**గొలుగొండ మేజర్ న్యూస్ 20 మార్చి** :గొలుగొండ మండలం పప్పిశెట్టిపాలెం గ్రామపంచాయతీ జమ్మదేవిపేటలో కమ్యూనిటీ భవనం నిర్మాణంలో అవినీతి జరిగిందని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా అధికారులు నోటీసులు జారీ చేసినట్లు గొలుగొండ టీడీపీ నేతలు తెలిపారు. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు చిటికెలు వేణుగోపాల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పై పలు విమర్శలు చేశారు..తప్పు మీరు చేసి మాపై నిందలు వేస్తారా అంటు సర్పంచ్ మరియు ఆమె భర్త రామకృష్ణ బిల్లులు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. విచారణ అనంతరం. 1,51,108 రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. దీనిని రాజకీయంగా మలుస్తూ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అధికారులు గ్రామస్తుల ఫిర్యాదు మేరకే చర్యలు తీసుకుంటున్నారని, ఇందులో రాజకీయ ప్రమేయం లేదన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు అప్పలనాయడు, బాబ్జి, పలువురు. పాల్గొన్నారు.

## నేడు జరగాల్సిన పది పరీక్ష వాయిదా

**– ఏప్రిల్ రెండో తేదీన ఇంగ్లీష్ పరీక్ష**



**దేవరాపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్** : ప్రస్తుతం జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అంతరాయం నెలకొంది. శనివారం నిర్వహించాల్సిన ఇంగ్లీష్ పరీక్ష రంజన్ (ఈద్–ఉల్–ఫితర్) సందర్భంగా ఈ ఇంగ్లీష్ పరీక్ష వాయిదా వేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారని మండల విద్యాశాఖ అధికారి వి.వి. ఈశ్వరరావు తెలిపారు. యధావిధిగా సోమవారం మ్యాథమెటిక్స్ పరీక్ష కొనసాగుతుందని, వాయిదా పడ్డ ఇంగ్లీష్ పరీక్ష ఏప్రిల్ 2 తేదీన ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, విద్యార్థులకు, తెలియజేశామన్నారు.

## నూకంబికను విశాఖ పశ్చిమ శాసనసభ్యులు

## పివిజె గణబాబు దంపతులు



**అనకాపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండగగా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పివిజె గణబాబు దంపతులు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను అమ్మవారి ఫోటో, ప్రసాదాన్ని అందజేసి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ యాళ్ల శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దాడి రత్నాకర్, టిడిపి నాయకులు దాడి జైవీర్, ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధి కల్పన కూటమి ప్రభుత్వ ధ్యేయం..

**– నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన..**



**నరసన్నపేట మార్చి 20 మేజర్ న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కూటమి సర్కార్ నిరుద్యోగుల నూతన సంవత్సర కానుక అందించిందని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ సిద్ధం చేయడం నిరుద్యోగ యువతకు భరోసా కల్పించడమేనని బగ్గు అర్చన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ తో పాటు ప్రైవేట్ కంపెనీలలో అనేక రకాల ఉద్యోగాలను యువతకి అందిస్తూ ఉపాధి కల్పిస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి సర్కార్ ముందుకు సాగుతుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్ తో విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కూటమి సర్కార్ రెండేళ్ల పాలనలో సుమారు ఆరున్నర లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడం కూటమి సర్కార్ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. బలగ ప్రహర్ష మాట్లాడుతూ కూటమి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ విడుదల



చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్ర పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ నర్సింహాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కూటమి సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారని, అమరావతిలో జరుగుతున్న పనులను చూస్తే అభివృద్ధి కనిపిస్తుందని, నరసన్నపేటలో కూర్చుని మాట్లాడితే ఏమి కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ ప్రధాన రంజికంగా పాలిస్తున్న అన్నారు. కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జామి వెంకటరావు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడంలో కూటమి సర్కార్ ముందడుగు వేస్తుందని, క్వాంటం వంటి టెక్నాలజీని ఉపయోగించి యువతకు భారీ భరోసాని కల్పించడం లోకేష్ నాయకత్వానికి నిదర్శనమని, విదేశీ పెట్టుబడులను సేకరించి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు చంద్రబాబు లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు రాష్ట్ర భవిష్యత్తుకు అద్దం పడుతున్నాయని అన్నారు. యువత అభివృద్ధి లక్ష్యంగా ఉద్యోగ కల్పనే జ్యేయంగా కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నాలకు అందరూ సహకరించాలని, యువత భవిష్యత్తుకు కూటం సర్కార్ భరోసా వెంకట్రావు అన్నారు. సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి సర్కార్ అభివృద్ధి, సంక్షేమము, ఉపాధి ఉద్యోగ కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతుందని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తో మాత్రమే అని నమ్మిన ప్రజలు, ప్రజల కోరిక మేరకు పాలన సాగుతుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, యువత అభివృద్ధికి ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్నిస్తున్నారని, 23వ తేదీన అనకాపల్లిలో నిర్వహించే స్టీల్ ప్లాంట్ ప్రారంభంలో యువత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ నాయకులు శిమ్మ చంద్రశేఖర్, అడపా చంద్రశేఖర్, సాసుపల్లి కృష్ణబాబు, బలగ ప్రహర్ష, కింజరాపు రామారావు, రావాడ గణపతి రావు, గొలివి రామారావు, బతకల గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**పాతపట్నం , మార్చి 20, మేజర్ న్యూస్:**రూర్కెలా నుంచి భువనేశ్వర్ మీదుగా గుణుపూర్ మధ్య తిరుగుతున్నా రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలు పాతపట్నంలో హాల్ట్ ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు,రైల్వే అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో రైల్వే వ్యవస్థను మరింత విస్తృత పరుస్తామని అన్నారు. రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ద్వారా స్థానిక రైతులకు, మహిళలకు, విద్యార్థులకు మరింత ఉపయుక్తంగా మారనుందని అన్నారు. శ్రీకాకుళం, గుణపూర్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధికి హద్దులు చెరిపేస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా.. ఒక జిల్లాలో 45 రోజుల వ్యవధిలోనే ఆరు నూతన హాల్టు ల





మంజూరు జరగడం ఆనందంగా ఉందని అన్నారు. మూలపేట పోర్ట్ ఏర్పాటు నేపథ్యంలో ఆ పోర్టుకు ఒరిస్సాను అనుసంధానం చెయ్యడం లో పాతపట్నం స్టేషన్ కీలకంగా మారుతుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులకు, జల్ జీవన్ మిషన్ కు, కరకట్టల నిర్మాణం కు అధిక కేటాయింపులు జరుగుతున్నాయి అన్నారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో పాతపట్నం నుండి వారంతపు ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదలకు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ రైల్వే డి.ఆర్.ఎమ్ లలిత్, ఖుర్దా డి.ఆర్.ఏం సునీల్, యార్లగడ్డ వెంకన్న చౌదరి, రైల్వే అధికారులు, కూటమి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

# టిడిపి ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలి..




**శ్రీకాకుళం మార్చి 20 మేజర్ న్యూస్ :**డ్రగ్స్ కేసులో పట్టుబడిన తెలుగుదేశం పార్టీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నైతిక బాధ్యత వహించాలి అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు డ్రగ్స్ కేసులో పట్టుబడిన తెలుగుదేశం పార్టీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలుతీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ విషయంపై శ్రీకాకుళం స్థానిక సూర్య మహల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమొజ్జాడ యుగంధర్, మాట్లాడుతూ డ్రగ్స్ కేసులో పట్టుబడిన ఎంపీపై తెలుగుదేశం పార్టీ నాయకత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ కేసులో టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పట్టుబడిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని వారు పేర్కొన్నారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధి ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పట్టుబడటం అత్యంత దురదృష్టకరమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని తరచూ ఉపన్యాసాలు చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇప్పుడు తమ పార్టీ ప్రజాప్రతినిధులే డ్రగ్స్ కేసుల్లో చిక్కుకోవడంతో ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ ఘటనపై పూర్తి నైతిక బాధ్యత వారే వహించాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం సమాజాన్ని నాశనం చేసే తీవ్రమైన సమస్యగా మారుతోందని, యువత భవిష్యత్తును దెబ్బతీసే ఈ ప్రమాదకరమైన పరిస్థితిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి కేసుల్లో పట్టుబడిన ప్రజాప్రతినిధులకు ఎలాంటి రాజకీయ పరిరక్షణ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇాకీ స్పష్టం చేసింది. విలువలు, నైతికత గురించి మాట్లాడే తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుగా తమ పార్టీ నాయకులపైనా అదే ప్రమాణాలను అమలు చేయాలని వారు సూచించారు. ఈ కేసుపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజనిజాలను ప్రజలకు వెల్లడించాలని ప్రభుత్వం మరియు దర్యాప్తు సంస్థలను కోరారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని, యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేందుకు ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ , ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, రామోజీ, వసంతరావు, శ్రీనిధి, అన్నాజీ, హేమంత్, కృష్ణ, వికాస్ తదితరాలు పాల్గొన్నారు..

# సహనము, సోదరభావం, దాతృత్వానికి ప్రతీకగా రంజాన్


– ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, మార్చి 20, మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సహనము, క్రమశిక్షణ, దాతృత్వం వంటి విలువలను ఆచరిస్తూ రంజాన్ పండుగను జరుపుకోవడం సమాజానికి ఆదర్శప్రాయమని మంత్రి పేర్కొన్నారు. రంజాన్ పండుగ కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అచ్చెన్నాయుడు అన్నారు. పరస్పర గౌరవం, ప్రేమ, సహకారం ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, వారి జీవితాల్లో సంతోషం, భద్రతను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ పర్వదినం ప్రతి కుటుంబానికి ఆనందం, శాంతి, సుభిక్షం తీసుకురావాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# అడవుల రక్షణే సర్వ ప్రాణులకు రక్షణ..

నరసన్నపేట మార్చి 20 మేజర్ న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అటవీ పరిరక్షణ దినోత్సవం బోటనీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ అడవుల రక్షణే సర్వప్రాణులకు రక్షణ అని అన్నారు. ప్రకృతి సమతుల్యతకు, పర్యావరణ హితానికి, జీవ వైవిధ్యానికి పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు 33% అటవీ విస్తీర్ణం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కానీ మనిషి స్వార్థం కొలది ఇతర జీవులపై ఆధిపత్యభావం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, అధిక జనాభా కారణాలవల్ల అడవులను నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రపంచంలో 22 శాతం మాత్రమే అటవీ విస్తీర్ణం ఉందని దీనివల్ల గ్లోబల్ వార్మింగ్, ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని అన్నారు. మానవులు స్వార్థ ప్రయోజనాలు వీడి అటవీ రక్షణ చేయడం ద్వారా ప్రకృతి సామెతలతతో పాటు భూగోళ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ మాట్లాడుతూ అడవులు జాతీ ఆదాయం పెంచడంతోపాటు, సంస్కృతి సాంప్రదాయాలను గిరిజన



వారసత్వాన్ని పరిరక్షించడంలో, అనేకవన్నీ ప్రాణులకు ఆవాసం కల్పించడంలో, జీవ వైవిధ్యం కాపాడడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం అధ్యాపకుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌కు ఘన నివాళి



దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించిన ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, మార్చి 20, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి నిబద్ధతతో సేవలందించిన మోహన్ అకాల మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మోహన్ అంత్యక్రియలు విషాద వాతావరణంలో నిర్వహించగా, స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ నివాళులర్పించారు. మోహన్ పాడెను స్వయంగా మోసి ఆయనపై ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మోహన్ తండ్రి రమణ కూడా పార్టీకి ఎన్నో సంవత్సరాలు సేవలందించగా, ఆయన మరణం అనంతరం కార్యాలయ బాధ్యతలను మోహన్‌కు అప్పగించారు. అప్పటి నుంచి మోహన్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నమ్మకమైన కార్యకర్తగా గుర్తింపు పొందారు. నిన్న రాత్రి జరిగినఘటనలో మోహన్ ఆకస్మికంగా మరణించడం అందరినీ కలచివేసింది. నివాసం సమీపంలో జరిగిన వాగ్వాదం అనంతరం ఆయన స్పృహ కోల్పోయి కిందపడిపోవడంతో, స్థానికులు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, మోహన్ మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ అంత్యక్రియల్లో జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్, పట్టణ అధ్యక్షులు పాండ్రంగి శంకర్ , మాదారాపు వెంకటేష్ , రెడ్డిగిరిజశంకర్ , ఇప్పిలి తిరుమలరావు , ఇతర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు తుది వీడ్కోలు పలికారు.

# రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్ షిప్ లో పద్మావతి విద్యార్థిని ప్రతిభ



**నరసన్నపేట, మార్చి 20 ,మేజర్‌న్యూస్** :రిలయన్స్ ఫౌండేషన్ 2025 -26 విద్యా సంవత్సరానికి ప్రకటించిన అండర్ గ్రాడ్యుయేట్ స్కాలర్షిప్ లో స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఆళ్ల ప్రియాంక తన సత్తా చాటింది. ఆంధ్రప్రదేశ్ నుంచి 1345 మంది ఈ ప్రతిష్టాత్మక స్కాలర్షిప్ లకు ఎంపిక కాగా అందులో నరసన్నపేట పద్మావతి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఉండడం విశేషం. ఎంపికైన విద్యార్థినికి 2 లక్షలు ఆర్థిక సహాయం అందుతుంది. తొలి విడతగా 50 వేలు తన అకౌంట్ లో జమయ్యాయి. అత్యంత పోటీతో కూడిన జాతీయస్థాయి ఎంపిక ప్రక్రియలో విజయం సాధించడం పద్మావతి విద్యార్థిని ప్రతిభకు నిదర్శనం. దేశవ్యాప్తంగా 5100 మంది ఈ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను అందించడమే ఈ స్కాలర్షిప్ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

# జిల్లాలో రైల్వేలు అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తాం



**శ్రీకాకుళం మార్చి 20 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో రైల్వే వ్యవస్థను మరింత విస్తృత పరుస్తామని కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు జిల్లాలోని కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ లో విశాఖ – గుణపూర్ పాసింజర్ రైలు హాల్ట్ ను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో కలసి ప్రారంభించారు. అదేవిధంగా మందస రోడ్ రైల్వే స్టేషన్ లో బెర్హంపూర్ విశాఖపట్నం ఎక్స్ప్రెస్ ను కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. పాతపట్నం లో రోర్కెల గుణపూర్ రాజ్యరాణి ఎక్స్ప్రెస్ ల నూతన హాల్టు ను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు లతో కలసి ప్రారంభించారు. అంతకు ముందు మూడు చోట్ల ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి హామీ ఇచ్చి.. కొద్ది రోజుల్లోనే హాల్ట్ మంజూరు అయ్యేలా కృషి చేసిన రామ్మోహన్ నాయుడు కు ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వచ్చేలా చెయ్యాలని కోరారు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ కు చేరుకునే అప్రోచ్ రోడ్లను విస్తృతం చెయ్యాలని కోరారు. అదే విధంగా నందిగాం – రౌతుపురం లో రోడ్డు అభివృద్ధి, టెక్కలి లో ఉన్న రైలు గేటును డబుల్ గేట్ గా విస్తృత పరచాలని అచ్చెన్నాయుడు కోరారు. దీనిపై రైల్వే అధికారులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు లు దృష్టి సారించాలన్నారు. అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సభ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. హరిశంద్రపురం రైల్వే స్టేషన్ లో ట్రైన్ హాల్ట్ కోసం విశేష ప్రయత్నం చేశామని.. ఉగాది పర్వదినం సమీపంలో అది సాకారం అవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సర్వీస్ ద్వారా స్థానిక రైతులకు, మహిళలకు, విద్యార్థులకు మరింత ఉపయుక్తంగా మారనుందని అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, గుణపూర్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధికి హద్దులు చెరిపేస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు అన్నారు. హరిశ్చంద్ర పురం స్టేషన్ లో ఇరవై ఏళ్ళ క్రితం ఎలా ఉంది, ఈరోజు ఎలా ఉంది అనే తేడాను ప్రజలు గమనించాలని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హరిశ్చంద్ర పురంలో అభివృద్ధి చేస్తే స్థానికంగా విశేష ఉపాధి వనరులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్లాట్ ఫాం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, స్టాపేజి.. ఇలా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. స్టేషన్ ను ఆనుకుని రైల్వే పరిధిలోని 40 ఎకరాలను సైతం అభివృద్ధి చేస్తామని, తద్వారా ఉపాధి అందుతుందని తెలిపారు. వేర్ హౌస్, గూడ్స్ షెడ్, కంటైనర్ టెర్మినల్ లాంటి వాటిని ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక ప్రజలు కూడా నూతన హాల్ట్ సర్వీసులను ఎక్కువగా ఉపయోగించుకోవాలని కోరారు. రైల్వే జోన్ ను విశాఖ లో త్వరలో ప్రారంభిస్తామని.. ఇకపై మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు కార్యరూపం దాల్చుతాయని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు కోరిన అభివృద్ధి పనులు కూడా అతి త్వరలో చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. చాలామంది లీడర్లు కేంద్ర ప్రభుత్వ స్థలం లో అభివృద్ధికి కేంద్రం నిధులపై ఆశపడతారని.. కానీ అచ్చెన్నాయుడు గారు అందుకు భిన్నంగా అనుమతులు మీరివ్వండి.. అభివృద్ధి మేము చేసుకుంటామని అనడం.. ఆయనకు మాత్రమే చెందిందని కితాబిచ్చారు. పోర్టు ఏర్పాటు ద్వారా అటు రాయ్ పూర్ నుండి ఇటు ఒడిశా వరకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సాల్ట్ భూముల సమస్యను పరిష్కరించామని అన్నారు.. అభివృద్ధి చేస్తూ ఉన్నామని.. కంపెనీలు రావడమే ఆలస్యం అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇరవై లక్షల ఉద్యోగాల హామీ తో కూటమి సర్కారు ఉపాధి దిశగా బలమైన అడుగులు వేస్తోందని అన్న రామ్మోహన్ నాయుడు.. అందుకు ఉత్తరాంధ్ర లో కూడా సమాన ప్రాధాన్యత దక్కుతుందని ఆనందం వ్యక్తం చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ భావాన్ని మరింతగా విస్తృత పరుస్తున్నామని తెలిపారు. ప్రపంచం ఇప్పుడు భారత దేశం వైపు చూస్తుంటే.. భారత్ వచ్చిన సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తూ ఉండటం శుభపరిణామం అని అన్నారు. గూగుల్ లాంటి సంస్థ లక్ష ముప్పై వేల కోట్లు అడుగు దూరంలోని విశాఖ లో పెట్టుబడి పెట్టడం, మిట్టల్ స్టీల్ ప్లాంట్ 80 వేల కోట్లతో 23న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. వీటితో పాటు మూల పేట పోర్ట్, రేర్ ఎర్త్ మినరల్స్ ద్వారా అనేక ఇండస్ట్రీలు రానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఆశీస్సులు శ్రీకాకుళం జిల్లాపై మెండుగా ఉన్నాయని.. కూటమిలో సిక్కోలు మరింతగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. వరుసగా కేటాయింపులు, అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. నలభై ఐదు రోజుల వ్యవధిలోనే 6 స్టాపులు శ్రీకాకుళం లో మంజూరు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్ లో సమీప స్టేషన్ లో ప్రశాంతి ఎక్స్ప్రెస్, ఇతర రైళ్ళను కూడా స్టాపేజి కల్పిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం నుండి నేరుగా సికింద్రాబాద్, తిరుపతి లకు రైళ్ల ఏర్పాటు కోసం విశేష కృషి చేస్తున్నట్టు తెలిపిన రామ్మోహన్ నాయుడు.. అందుకు రైల్వే శాఖ నుండి, మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుండి సానుకూల స్పందన వచ్చినట్టు తెలిపారు. సర్వేలు కూడా ఈ విషయంపై సాగుతున్నట్టు అన్నారు. జిల్లాలో రైల్వే ల అభివృద్ధికి తన తండ్రి దివంగత కింజరాపు ఎర్రంనాయుడు గారు విశేష కృషి చేశారని.. ఆయన ఆశయ సాధనకు తాను ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. మందస రోడ్ రైల్వే స్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి విస్తరణకు ప్రణాళిక సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మందస స్టేషన్ లో భవిష్యత్లో మరిన్ని హాల్ట్ లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాతపట్నం లో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో పాతపట్నం నుండి వారంతపు ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదల కు కృషి చెయ్యాలని కోరారు. అనంతరం పాతపట్నం లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కీలక హామీలు ఇచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా.. ఒక జిల్లాలో 45 రోజుల వ్యవధిలోనే ఆరు నూతన హాల్టు ల మంజూరు జరగడం ఆనందంగా ఉందని అన్నారు. మూలపేట పోర్ట్ ఏర్పాటు నేపథ్యంలో ఆ పోర్టుకు ఒరిస్సాను అనుసంధానం చెయ్యడం లో పాతపట్నం స్టేషన్ కీలకంగా మారుతుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులకు, జల్ జీవన్ మిషన్ కు, కరకట్టల నిర్మాణం కు అధిక కేటాయింపులు జరుగుతున్నాయి అన్నారు. 12 ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా పరిధిలో రైళ్ల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని.. షెల్టర్లు, స్టాపేజీలు, మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ విశేష వృద్ధి సాధించామని తెలిపారు. రైల్వే స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎర్రన్నాయుడు గారు విశేష కృషి చేశారని.. నారో గేజ్ ను బ్రాడ్ గేజ్ గా మార్చారని అన్నారు. ఈ నౌపడ గుణపూర్ లైన్ ను 1200 కోట్లతో మరింతగా పొడిగిస్తున్నామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పాతపట్నం, టెక్కలి స్టేషన్ లను క్రాసింగ్ స్టేషన్ల గా మార్చుతామని హామీ ఇచ్చారు. ఈ నౌపడ, టెక్కలి పాతపట్నం లైన్ ను డబుల్ లైన్ గా మార్చడానికి కూడా కృషి చేస్తున్నామని ఆర్.డి.ఓ ద్వారా సర్వే ప్రయత్నాలు కూడా చేస్తున్నామని తెలిపారు. 9కోట్ల రూపాయలతో నితిన్ గడ్కరీ దగ్గర కూర్చొని నీలమణి దుర్గ ఆలయం వద్ద ఫ్లై ఓవర్ మార్పులు చేశామని తెలిపారు. ప్రధాని మోదీ ధీటైన నాయకత్వంతో దేశం అభివృద్ధి వైపు వేగంగా పయనిస్తూ ఉంటే.. సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు నడిపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుధని అన్నారు. ఇప్పుడు రాష్ట్రం వైపు పెట్టుబడులు వెతుక్కుని వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ రైల్వే డి.ఆర్.ఎమ్ లలిత్, ఖుర్దా డి.ఆర్.ఏం సునీల్, యార్లగడ్డ వెంకన్న చౌదరి, రైల్వే అధికారులు, కూటమి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదములో ఇద్దరికీ గాయాలు,



**మెలియాపుట్టి. మార్చి 20. మేజర్ న్యూస్:** మెళియాపుట్టి స్వరాజ్యలక్ష్మి భారత్ గ్యాస్ గోడౌన్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. మెళియాపుట్టి గ్రామానికి చెందిన ఓ ఆటోలో కేరాసింగి గ్రామస్తులను మెళియాపుట్టికి తీసుకొస్తుండగా, మార్గమధ్యంలో ఆటో టైర్ పంచర్ కావడంతో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కేరాసింగి గ్రామానికి చెందిన జర్జంగి పాపారావుకు కాలువిరగగ, గిరంగి పోలయ్యకు గాయాలయ్యాయి. వీరికి వైద్య సేవలు నిమిత్తం శ్రీకాకుళం తరలించారు. పాపారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్ సి. బీ ఢిల్లీశ్వరరావు కేసు నమోదు చేశారు.

## మెళియాపుట్టిలో రంజాన్ తోఫా పంపిణీ



**మెలియాపుట్టి. మార్చి 20. మేజర్న్యూస్:**రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలు మేరకు శుక్రవారం మెళియాపుట్టి మండలంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక టీడీపీ నాయకులు ఏరుసు శ్రీనివాసు రెడ్డి రంజాన్ తోఫా అందించారు. ముస్లిం సోదరులకు సాలువులతో ఘనంగా సత్కరించి స్వీట్లు, పండ్లను ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సహనానికి సేవా భావానికి ప్రతీక అన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఆయనతో పాటు ఆయన అభిమానులు ముస్లిం సోదరులు ఉన్నారు.

## ఎల్లారమ్మ అమ్మవారి దర్శనానికి పేరుతో

## గత మూడు రోజులు నుండి దోపిడీ...



**అచ్చుతాపురం మార్చ్ 20 మేజర్ న్యూస్:**చిన్నపిల్లలు అని చూడకుండా డబ్బులు ఇస్తేనే దర్శనానికి పంపిస్తున్నావ్ లేదంటే వెళ్లిపొండి. స్థానికులు ఒక బామ్మ డబ్బులు తేలేదని దర్శనానికి వెళ్లి వస్తాను అని చెప్పిన సరే వెళ్లడానికి వీలులేదని పట్టుపెట్టిన ఎల్లారమ్మ ఉత్సవ కమిటీ సభ్యులుసాధారణ దర్శనానికి 20 రూపాయలు చీరకు 30 రూపాయలు విఐపి దర్శనానికి వంద రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు

డబ్బులుంటేనే ఎల్లారమ్మ దర్శనం లేకుంటే లేదు

# నిర్వాసితుల నోట్లో మట్టి కొట్టి మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు భూమి పూజ





**నక్కపల్లి: మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలం లో ఈనెల ఇరవై మూడు న ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కు భూమి పూజ చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ భూమి పూజ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు వస్తున్న విషయం తెలిసిందే.శు క్రవారం సిపిఎం ప్రతినిధిలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో పర్యటించి నిర్వాసితులు సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం మాట్లాడుతూ ఆర్సెలార్ మిట్టల్, నిప్పాను స్టీల్ ప్లాంట్ కొరకు భూములు, ఇల్లులు కోల్పోయిన నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయకుండా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కు భూమి పూజ ఎలా చేస్తారని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం మిట్టల్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి ఎంత తొందరగా భూములు అప్పగిద్దాం ఏ విధమైన సేవలు చేద్దాము అనే యావ తప్ప సర్వం కోల్పోయిన నిర్వాసితులను ఎలా ఆదుకుందామనే ఆలోచనే లేదని తెలిపారు. , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ వివాహం అయిన ఆడపిల్లలకు, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన మగ పిల్లలు, అర్హత కలిగి ప్యాకేజీ అందని వారుకి రెండో లిస్ట్ అని చెప్పి కాలయాపన చేయకుండా వెంటనే ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ ఇక్కడ అదికారులు చట్టాలను ఉల్లంఘించి నిర్వాసితులను భయబ్రాంతులకు గురి చేసి మిట్టల్ మెప్పు కోసం ఇల్లు లు నేలమట్టం చేసి నిర్వాసితులను నడిరోడ్డుమీదకు నెట్టారని,ఇంటి అద్దె చొప్పున ఐదు నెలకు ఇరవై ఐదు వేలు ఇంటి అద్దె చెల్లిస్తామని చెప్పి కుంత మంది కి మాత్రమే చెల్లించారని ప్రశ్నించారు.వివాహం అయిన ఆడపిల్లలకు, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన మగ పిల్లలు, అర్హత కలిగి ప్యాకేజీ అందని వారుకి రెండో లిస్ట్ అని చెప్పి కాలయాపన చేయకుండా వెంటనే ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు.నిర్వాసితులందరికీ ఆర్ కార్డు లు ఇవ్వాలని నిర్వాసితులకు, స్థానికులకు డబ్బై ఐదు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని దీనిపై ప్రభుత్వం కంపెనీ యాజమాన్యం తో ఒప్పందం చేయాలని,వెంటనే స్కిల్ డవలఫ్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ,సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్ ఎం. మహేష్ బాబు, వై. నవీన్,జీ. రమణ, కె.దేవుడు,ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్ భూమి పూజ



**– భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన విశాఖ రేంజ్ ఐజీ, జిల్లా ఎస్పీ**

**నక్కపల్లి(అనకాపల్లి), మార్చి 20, మేజర్‌న్యూస్:** జిల్లాలోని నక్కపల్లి మండలం, చందనాడ గ్రామంలోని తమ్మయ్యపేట వద్ద ఈ నెల 23వ తేదీన జరగనున్న ప్రతిష్టాత్మక ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం ముమ్మరం చేసింది. ?శుక్రవారం సాయంత్రం విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా క్షేత్రస్థాయిలో పర్యటించి, ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో అత్యున్నత స్థాయి భద్రత, ప్రోటోకాల్‌ను అమలు చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్ నిర్మాణం, బారికేడింగ్ పనులు, వాహనాల పార్కింగ్ స్థలాలను ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, కార్యక్రమానికి వచ్చే వాహనాల కోసం ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు, నిఘా విభాగాల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ?"రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో కీలకమైన ఈ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి ఆదేశించారు. ?ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, వి.విష్ణు స్వరూప్, సిఐలు బాల సూర్యారావు, మురళి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి

**-రేయింబవళ్లు యథేచ్ఛగా సాగుతున్న దందా**
**కనుమరుగౌతున్న కొండలు, గెద్దలు బాహాటంగానే**
**జరుగుతున్నా కన్నెత్తి చూడని వైనం అధికారులు, రాజకీయ**
**అండదండలపై విమర్శలు- వెల్లువెత్తుతున్నాయి.**
**నియోజపపర్గంలోలకు ఈ దందా విస్తరించిందంటే, -**
**అతని దూకుడు ఎంత తీవ్రమైందో అర్థమవుతోంది.**

**అచ్యుతాపురం, మార్చి 20.మేజర్‌న్యూస్:**అచ్యుతాపురం మండలం కొండకర్లలో అక్రమ లేలపులు దందా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెయల్ ఎస్టేట్ శివ రంగంలో దిగికి అయినా సొంతం కావాల్సిందే" అన్నట్టుగా భూములపై దండయాత్ర సాగిస్తూ, గెడ్డలు, గుట్టలు, వృక్షాలు అన్న తేడా లేకుండా నేలమట్టం చేస్తున్న తీరు స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. చట్టాలు, నిబంధనలు అన్నవి తనకు వర్తించనన్న ధీమాతో అక్రమ లేజపుట్లు వేస్తూ భూములను ప్లాట్లుగా మార్చడం అతనికి నిత్యకృత్యంగా మారిపోయింది.ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఉన్నా తనకు ఎవరూ అడ్డుకాదన్న అహంకారంతో ఈ ఆక్రము వ్యాపాదాన్ని బహిరంగంగానే. కొనసాగిస్తున్నారనే విమర్శలున్నాయి. స్థలాలు కొనుగోలు చేయాలనుకునే ఆమాయకులను లక్ష్యంగా చేసుకుని లక్షలు, కోట్ల రూపాయలు దండుకుంటున్నాడన్న ఆరోపణలు:వందల వివరాల్లో ఎలాంటి అయుసుతులు లేకుండా టిపుల్లు వేయడం. వాటిని అడ్డగోలుగా విక్రయించడం అతనికి అలవాటుగా మారింది. ఈ వ్యవహారంలో అతని దరిదాపుల్లో మరివరూ ఉండరని స్థానికంగా విమర్శిలు వెల్లువెత్తుతున్నాయి.



తాజాగా కొంచకర్ల గ్రామ గ్రామ పరిధిలో సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో పగలు, రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాంతోకొండలు తప్పి రోడ్డు వేస్తూ లేఅవుట్ పనులు వెగంగా కొనసాగిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న కొండగర్తలను సైతం కప్పేసి భూమిని సమతలంగా మార్చేస్తున్నాడు. ఇంత బహిరంగంగా ఆక్రమాలు జరుగుతున్నా రెవెన్యూ, మైమింగ్, పంచాయితీ, పునా అధికారులు మాత్రం మౌనం వీడకపోవడం అనుమానాలకు తావిస్తోంది రాజకీయం అండ అధికారులే. అండదండలతో ఈ దందా నడుస్తోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులను ఎలా మేనేజ్ చేసుకున్నానో. అన్న ప్రశ్నలు స్థానికంగా గట్టిగా వినిపిస్తున్నాం. ప్రజా సంపదను దోచుకుంటూ, చట్టాలను తుంగలో తొక్కుతూ సాగుతున్న అర్ధము చందాపై వెంటునే కరిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమాలకు అడ్డుకట్టు చేయడంలో అధికారుల ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు పెరుగుతున్నా... సమాధానాలు మాత్రం కనిపించడం లేదు

## ఉగాది ఉత్సవంలో

## మండల స్థాయి చదరంగం పోటీలు



**అచ్చుతాపురం, మార్చ్ 20, మేజర్‌న్యూస్:**అచ్యుతాపురం,కొండకర్ల గ్రామంలో ఉగాది ఉత్సవంలో మండల స్థాయి చదరంగం పోటీలు రసవత్తరంగా ముగిశాయి. హేమాగ్ని ఆన్లైన్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్లలో విజయం సాధించిన ఆరుగురు తుది పోరుకు చేరుకున్నారు. ఈ తుదిపోరులో ప్రథమ స్థానంలో తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన పి శ్రీనివాసరావు గారు, రెండవ స్థానంలో అనకాపల్లి కి చెందిన కే తేజ, మూడవ స్థానంలో తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన పి నాగు గారు గెలుపొందారు. అలాగే జూనియర్ విభాగంలో మంచి ప్రతిభ కనబరిచిన కే కౌశిక్ ప్రథమ స్థానంలోను బీ చైతన్య ద్వితీయ స్థానంను సాధించారు. పోటీలు నిర్వహించినటువంటి ఆర్గనైజర్ వసాది ఉదయభాస్కర్ మాట్లాడుతూ యువతలో ఈ పోటీలు ఒక ప్రేరేపణగా మారి మంచి క్రీడాకారులను అందించడానికి ఈ పోటీలు వేదికగా మారుతాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఫోటీలను సమర్థిస్తూ మొదటి బహుమానంను శ్రీ కోట్ని శివ గారు, రెండవ బహుమతి శ్రీ ఇరుగుల శ్రీనివాస్ గారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కొండకర్ల కార్యవర్గం మరియు గ్రామ పెద్దలు గుబ్బల అప్పారావు, గుబ్బల ఈశ్వరరావు, సబ్బవరపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివయ్య పెండ్లిరాట



**నక్కపల్లి మార్చి 20.మేజర్‌న్యూస్:** :మండలం లో ఉపమాక గ్రామములో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరిదేవి సమేత లక్ష్మనేశ్వర స్వామి వార్ల వార్షిక కళ్యాణ నకు ఘనంగా శివయ్య పెండ్లి రాటమహోత్సవము నిర్వాహిశీచారు.ఈనెల 29న వార్షిక కళ్యాణ నకు పెండ్లిరాట కార్యక్రమశీ ఘనశీగా జరిపించారు..ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు మహేష్ , సంతోష్ , నక్కపల్లి టీడీపీ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి పిఏసియస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఆలయ మాజీ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరావు,గ్రామ పెద్దలు సిద్ధాబత్తుల కృష్ణ, కొప్పిశెట్టి వెంకటరమణ, కోరుకొండ వరహాలరావు,కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, నరిసే హరిప్రసాద్, దవరసింగి రాంబాబు,దవరసింగి సన్యాసిరావు మాస్టర్,పొన్నాడ నారాయణరావు,ప్రగడ బుజ్జి,కొప్పిశెట్టి హరిబాబు,రామారావు , ప్రణవ్, కొప్పిశెట్టి వాసు, తోలేటి శ్రీను,బాబాజీ, గోకులపాటి బాబ్జి,కొప్పిశెట్టి దొర, తోట లచ్చ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనుపరిచిన మత్స్యకార కుసుమ

### పవిత్ర ను సత్కరించినా జాతీయ మత్స్యకార సంఘం



**నక్కపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలం లోని బంగారమ్మపాలెం మత్స్యకార కుటుశీ బానికి చెంధినా సిహెచ్.పవిత్ర గెట్ పరీక్ష లో ప్రతిభ కనుపరిచింధి.గెట్ పరీక్ష ఫలితాలు లో 1940 ర్యాంక్ సాదిశీచింధి. ప్రతిభ కనుభరిచిన పవిత్ర ను జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు పవిత్రను వారి తల్లీదంఢ్రులను అభినందించి దుస్సాలువా కప్పీ సత్కారించారు.మీ తల్లీదంఢ్రులకు ,మత్స్యకార కులానికి గోప్ప ఖ్యాతీ చెప్పి పెట్టావని కొనియాడారు.మరింత మంధికి నీవు ఆదర్శం కావాలని అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి కోవిరి వెంకటేష్, కార్యాదర్శి ఎమ్.జగ్గరావు,జిల్లాఅధ్యక్షులు ఎరిపిల్లి అప్పలరాజు,యువత అధ్యక్షుడు మహేష్ తడితరులు ఉన్నారు. రాష్ట్ర పెన్షనర్స్ మరియు ఉద్యోగులకు సంబందించిన దీర్ఘకాల పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి!

## ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన

## పి.ఆర్.పెన్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర్మారావు

**అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేసి పదవి విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడపవలసిన పెన్షనర్లు ప్రస్తుతం అనేక వైద్య పరిపాలన సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పి.ఆర్.సి.బకాయిలు, డి.ఏ.లీవ్ ఎంకేశ్మెంట్, గ్రాట్యుటీ,మెడికల్ రీఎంబెర్స్ మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి కూర్మారావు వినతిపత్రాన్ని పంపించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.ఆర్.సి.ప్రకటన ఆలస్యం పెన్షనర్స్ ఆర్థికస్థితి దెబ్బతీస్తున్నదని,పెరుగుతున్న జీవనవ్యయాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఐ.ఆర్.ప్రకటించాలని,పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు.పెన్షనర్స్ ఎల్లప్పుడూ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని, ముఖ్యంగా ఎన్నికల సమయంలో కూటమి విజయానికి తమవంతు సహకారం అందించారని, మ్యానిఫెస్టోలో ఉద్యోగులు మరియు పెన్షనర్స్ కు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలం లాలంకోడూరు గ్రామంలో రాంబిల్లి మండలం పార్టీ అధ్యక్షులు లాలం భరత్ అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా అజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియయలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి రాజన్న రమేష్ కుమార్ , కార్యదర్శి మరియు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన నిమిత్తం విచ్చేయుచున్నారు కావున మంచి నియోజవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గౌరవనీయుల నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడపడానికి రాత్రి పగలు నిరంతరం పనిచేస్తున్నారని దీనికి మన వంతు సహాయంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. అనంతరం రాంబిల్లి మండలం సీఎం సహాయనిది నుండి 7,41,285 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు . రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామానికి చెందిన గెడ్డం వెంకట రమణ కు 55084 రూపాయలు రాంబిల్లి మండలం జడ్ చింతువ గ్రామానికి చెందిన ఎరిపిల్లి శరణ్య 76524 రూపాయలు. రాంబిల్లి మండలం జడ్ చింతువ గ్రామానికి చెందిన గనగల్ల ఆశ్రిత కు 24336 రూపాయలు 4రాంబిల్లి మండలం జడ్ చింతువ గ్రామానికి చెందిన ఉమ్మడి లక్ష్మి కు 23920 రూపాయలు రాంబిల్లి మండలం జడ్ చింతువ గ్రామానికి చెందిన ఎరిపిల్లి అచ్చియ్యమ్మ కు 23920 రూపాయలు రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామానికి చెందిన కొవిరి నూకరాజు కు 44095 రూపాయలు రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామానికి చెందిన ఎరిపిల్లి నవీన్ కు 112145 రూపాయలు రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామానికి చెందిన కేసనకుర్తి వెంట నరసింహ కృతివిక్ వర్ధన్ కు 50834 రూపాయలు రాంబిల్లి మండలం రాజుకోడూరు గ్రామానికి చెందిన సూరిశెట్టి అప్పలనర్స కు 12541 రూపాయలు రాంబిల్లి మండలం రాజుకోడూరు గ్రామానికి చెందిన బంటుపల్లి ప్రణీత్ కు 21974 రూపాయలు రాంబిల్లి మండలం చినకలవలపల్లి గ్రామానికి చెందిన వేంపాడ రాములమ్మ కు 27655 రూపాయలు రాంబిల్లి మండలం చినకలవలపల్లి గ్రామానికి చెందిన గొండేసి గుణవతి కు 30655 రూపాయలు 1రాంబిల్లి మండలం చినకలవలపల్లి గ్రామానికి చెందిన యన్నంరెడ్డి వరలక్ష్మి కు 95847 రూపాయలురాంబిల్లి మండలం చైనా కలవలపల్లి గ్రామానికి చెందిన ధర్మాల లోవ రమేష్ కు 58778 రూపాయలురాంబిల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఉప్పాడ ముత్తయ్య కు 45281 రూపాయలురాంబిల్లి మండలం వై లోవ గ్రామానికి చెందిన బద్ది అప్పారావు కు 30800 రూపాయలు వై లోవ గ్రామానికి చెందిన కర్రి అప్పారావు కు 22000 రూపాయలు కొత్తపేట గ్రామానికి చెందిన మొక్క నాగలక్ష్మి కు 23920 రూపాయలు రాంబిల్లి మండలం దిమిలి గ్రామానికి చెందిన సేనాపతి నాగేశ్వరరావు కు 34500 రూపాయలు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిగిరెడ్డి శివప్రసాదరావు,మండల ప్రధాన కార్యదర్శి కరేడ్ల ఈశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ చోడపల్లి సత్యనారాయణ, జల్లి ఆదిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఎరిపెల్లి చిట్టిబాబు, లాలం తాతబాబు, సూరడ అప్పలరాజు,చిన్ని నారాయణరావు, అనకాపల్లి శివప్రసాద్, లాలం అభిరాం, బద్ది నారాయణరావు, చెల్లూరి కోదండరావ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులతో ఎం.వి.ఆర్ భేటీ

### లక్ష రూపాయల విరాళం అందజేత

**అనకాపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) ను విశ్వహిందూ పరిషత్ (వి హెచ్ పి) జిల్లా కమిటీ సభ్యులు శుక్రవారం పట్టణంలోనే నర్సింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచారానికి మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారంగా ఎం.వి.ఆర్ లక్ష రూపాయల (రూ. 1,00,000/-) విరాళాన్ని ప్రకటించి, నిర్వాహకులకు తెలియజేశారు.ఆయన భారతీయ జనతా పార్టీలోకి వస్తున్నారనే వార్త పట్ల వి.హెచ్.పి నేతలు హర్షం వ్యక్తం చేస్తూ.. హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ, ధర్మ రక్షణకు అండగా నిలుస్తున్న ఎం.వి.ఆర్ రాజకీయాల్లోకి రావడం మాకు గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విహెచ్‌పి అధ్యక్షులు డాక్టర్ డి.డి. నాయుడు, సహ కార్యదర్శి లీలా హేమ జగదీష్ నాయుడు, ఉపాధ్యక్షులు రాపిడి రామకొండరావు, కటకం లక్ష్మణరావు, కాళహస్తి రమేష్ లతో పాటు ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి ఇంచార్జ్ గైపూరి రాజు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# మిట్టల్ స్టీల్ కు‘గ్రీన్’ సిగ్నల్



**అచ్చుతాపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల అధ్యక్షతన టీడీపీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ భారీ ఉక్కు కర్మాగారానికి పర్యావరణ అనుమతులు లభించడం రాష్ట్రానికి కీలక మైలురాయిగా పేర్కొన్నారు. రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడితో, 8.2 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్ట్ దేశంలోనే అతిపెద్ద గ్రీన ఫల్డ్ స్టీల్ ప్లాంట్గా నిలుస్తుందన్నారు. మాజీ ఎంపీ పప్పల మాట్లాడుతూ భవిష్యత్తులో దీనిని 24 మిలియన్ టన్నుల వరకు విస్తరించనున్నారు. కేవలం 14 నెలల్లోనే భూమి కేటాయింపు, ప్రధాన అనుమతులన్నీ పూర్తి కావడం ప్రభుత్వ వేగవంతమైన పరిపాలనకు నిదర్శనమని చెప్పారు. ఈ పరిశ్రమ ద్వారా ఉక్కు ఆధారిత పరిశ్రమలు, లాజిస్టిక్స్, మిషనరీ తయారీ రంగాలు అభివృద్ధి చెందడంతో పాటు, భారీగా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. నాయకులు బొండా జగన్నాథం, కర్రి సాయికృష్ణ, రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, లాలం భరత్, పీలా తులసీరామ్, శివన్నారాయణమూర్తి, భీమరశెట్టి శ్రీనివాసరావు, మామిడి శివ అప్పారావు, ఆడారి మంజు, రాజా వెంకటరమణారావు, ములికి సూరిబాబు, కొమ్ముల తిరుపతి కుమార్, తంగుడు సంతోష్ కుమార్, గంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.